నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 16-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:155 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

మానవతా విలువలు
మన ఉమ్మడి వారసత్వం
అనేవాళ్లు కట్టుబడితే
ఐక్యతకెంతో జవసత్వం.

చెప్పినంత మాత్రానా
చరిత చెరిగి పోదుకదా
మతం పేర విద్వేషం
మబ్బు కరుగ లేదుకదా

-వేల్పుల నారాయణ
9440433475

రాష్ట్రంలో 26 మంది డిఎస్‌పిల బదిలీ..

హైదరాబాద్, ఫిబ్రవరి 15:లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖలో గడచిన వారం రోజుల్లో 225 డిఎస్‌పిలను బదిలీ చేశారు. తాజాగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 26 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఐపిఎస్ అధికారుల నుంచి అన్ని హోదాలలో ఉన్న పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు తెలుస్తున్నది.

గతమూడేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న, సొంత జిల్లాల్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ డిసెంబర్‌లో ఆదేశించిన విషయం తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులకు స్థానచలనం కల్పించినట్లు పోలీసుశాఖ ఉన్నతాధికారులు వివరిస్తున్నారు. కాగా రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ అధికారులను అసెంబ్లి సమావేశాల అనంతరం మూకుమ్మడిగా బదిలీ చేసేందుకు ఆయా జిల్లాల పోలీసు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

స్పోర్ట్స్ పరేడ్‌లో రక్తపుటేరులు

-పరేడ్‌లో కాల్పులు.. ఒకరు మృతి.. 22 మందికి తీవ్ర గాయాలు

న్యూ డిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : అమెరికాలో మరోమారు తుపాకులు విరుచుకుప డ్డాయి. స్పోర్ట్స్ పరేడ్‌లో రక్తపుటేరులు పారాయి. సూపర్ బౌల్ విజేతగా నిలిచినందుకు కేన్సాస్ సిటీ చీఫ్స్ పరేడ్ నిర్వహిస్తుండగా కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. మిస్సౌరిలోని కేన్సాస్ సిటీలో ఈ కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ పరేడ్‌లో వేలాది మంది పాల్గొనడంతో.. ఎటునుంచి కాల్పులు జరుగుతున్నాయో తెలియక అక్కడికి వచ్చిన వారు పరుగులు పెట్టారు. కాల్పుల్లో గాయపడ్డ వారిని పోలీసులు సమీప ఆస్పత్రులకు తరలించారు.కాల్పులకు పాల్పడ్డ ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్టు కేన్సాస్ సిటీ పోలీస్ చీఫ్ స్టేసీ గ్రేవ్స్ మీడియాకు వెల్లడించారు. కాల్పులకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆటగాళ్లు, కోచ్‌లు, సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు కేన్సాస్ జట్టు ప్రకటించింది. సూపర్ బౌల్ ఛాంపియన్‌షిఫ్ అనేది అమెరికా నేషనల్ ఫుట్‌బాల్ లీగ్‌లో భాగం. గత ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కేన్సాస్ జట్టు శాన్‌ఫ్రాన్సిస్కోపై నెగ్గింది. దీంతో ఆ జట్టు విజయోత్సవాలను నిర్వహించింది. ప్రతి ఏడాది సూపర్ బౌల్ ఛాంపియన్‌షిప్ జరుగుతుంది.

ఇక ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగబోను సోనియా గాంధీ సంచలన ప్రకటన

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్): కాంగ్రెస్ అగ్ర నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగబోనని సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు రాయ్ బరేలి ప్రజలకు సోనియా గాంధీ బహిరంగ లేఖ రాశారు. రాజ్య సభకు సోనియా గాంధీ బుధవారం (నిన్న) నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2004 నుంచి రాయ్ బరేలి లోక్ సభ నియోజకవర్గానికి సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కంచుకోట రాయ్ బరేలి. ఇక్కడి నుంచి సోనియా భర్త దివంగత రాజీవ్ గాంధీ, అత్త దివంగత ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. 'రాయ్ బరేలి నియోజకవర్గంతో తమ కుటుంబానికి అనుబంధం ఉంది. మీరు నాకు, నా కుటుంబానికి అండగా నిలిచారు.

అనారోగ్య కారణాల వల్ల వచ్చే లోక్ సభ ఎన్నికలో పోటీ చేయడం లేదు అని' లేఖలో సోనియా గాంధీ ఎమోషనల్ అయ్యారు. రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా గాంధీ నామినేషన్ వేశారు. తొలిసారి ఎగువ సభకు ప్రాతినిధ్యం వహించబోతున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభ స్థానం ఖాళీ అవనుంది. ఆ స్థానంలో సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహిస్తారు.

70 రోజుల్లో 25 వేల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం మాది - రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 15: కొత్తగా ఎంపికైన గురుకుల ఉపాధ్యాయులకు ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాలను చేపట్టకుండా బీఆర్ఎస్ ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలపై దృష్టి సారించిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

గురుకుల ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కుటుంబంలో ఉద్యోగాలు ఊడగొట్టిన ందుకే ఇప్పుడు నిరుద్యోగులకు మంచి రోజులు వచ్చాయి. ఉద్యోగాలు లభిస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ అన్యాయాలను రాష్ట్ర ప్రజలు గమనించారనీ.. అందుకే కేసీఆర్ సర్కార్‌ను గద్దె దించారని చెప్పారు. ఉద్యోగ నియామకాలను పట్టించుకోని కేసీఆర్ సర్కార్.. కేవలం దోచుకోవడం.. దాచుకోవడంపైనే దృష్టి పెట్టారంటూ ఆరోపణలు చేశారు. అవినీతికి పాల్పడబట్టే వేడిగడ్డ బ్యారేజ్ పేకమేడలా కూలిపోయే పరిస్థితి దాపురించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రాజెక్టులపై చర్చ పెడితే అసెంబ్లీకి రాకుండా పారిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.

ఉద్యోగ నియామకాల చిక్కుముడులను విప్పుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. త్వరలోనే గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అధికారం చేపట్టిన 70 రోజుల్లోనే దాదాపు 25వేల ఉద్యోగ నియామకాలను చేపట్టామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం విద్య రంగం కోసం ఖర్చు చేసింది ఆరు శాతమే అనీ.. తాము ఇప్పుడు 12 శాతానికి పెంచామన్నారు. గురుకులాలను బలోపేతం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

అసెంబ్లీకి రావడానికి కేసీఆర్‌కు కాళ్ల నొప్పులొస్తాయని ఎద్దేవా చేశారు. నల్గొండకు వెళ్లడానికి మాత్రం ఎలాంటి నొప్పులు ఉండవని మండిపడ్డారు. హరీశ్‌కు అధికారం రావాలంటే ఔరంగజేబు అవతారమెత్తాల్సిందేనని అన్నారు. పదేళ్లు చేసిందేమీ లేదు.. మేము రాగానే అక్కసు వెళ్లగక్కుతున్నారు.

మా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు. నువ్వు రాజీనామా చెయ్ నేను చేసి చూపిస్తా అని హరీశ్ అంటుండు. హరీశ్‌రావును చూస్తుంటే.. మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారు. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుది. పదేళ్లు మంత్రిగా ఉండి హరీశ్ ఏం చేశారు?. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా పారిపోయింద్రు. దశ బాగుంటే దిశతో పని లేదు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలి అని. సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

నేడు అసెంబ్లీలో కులగణన తీర్మానం- ఇరిగేషన్ శాఖపై శ్వేతపత్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 15:తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రేపటితో ముగియనున్నాయి. అసెంబ్లీలో కులగణన తీర్మానం రేపటికి వాయిదా పడింది. ఇవాళ సభలో కుల జనగణన తీర్మానం పెట్టాలని కాంగ్రెస్ సర్కార్ భావించింది.

ఈ రోజు సభలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. ఆ బిల్లుపై చర్చ ఆలస్యం కావడంతో కులగణన తీర్మానం రేపటికి వాయిదా పడింది. రేపు ఉదయం 10 గంటలకు సభలో కులగణన తీర్మానాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత నీటిపారుదల శాఖపై శ్వేతపత్రాన్ని ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇరిగేషన్ శాఖపై శ్వేతపత్రాన్ని ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేయనున్నారు.

మాది వాస్తవిక బడ్జెట్ - డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, ఫిబ్రవరి 15: బడ్జెట్‌లో కేటాయించిన ప్రతి రూపాయిలో సమానత్వం పాటించామన్నారు భట్టి . తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయని, అసమానతలను రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు .తెలంగాణ బడ్జెట్‌పై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. గత ప్రభుత్వం రాబడులను అంచనా వేయకుండా బడ్జెట్ రూపొందించిందని ఆరోపించారు.

తమ ప్రభుత్వం చాలా సహేతుకంగా బడ్జెట్ రూపొందించామని చెప్పారు .. గతంలో ఆదాయం ఉన్నా లేకున్నా బడ్జెట్‌ను పెంచుకుంటూ వెళ్లారని, గత పదేళ్లలో సరైన బడ్జెట్‌ను రూపొందించలేదని అన్నారు. ప్రతి ఏడాది ఒక్కో అంశంపై 20 శాతం కేటాయింపులు పెంచుతూ వెళ్లారని అన్నారాయన.

తెలంగాణ రాష్ట్రంలో సమాన అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు భట్టి విక్రమార్క. దళిత బంధు ఇవ్వడానికి తమ ప్రభుత్వానికి ఏమాత్రం అభ్యంతరం లేదని, కాంగ్రెస్ పార్టీ కూడా దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తోందన్నారాయన.. జాబ్ క్యాలెండర్ విడదల చేస్తామన్నారు భట్టి.. ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, ధరణి వెబ్ సైట్‌ను ప్రక్షాళన చేస్తామని, ఆ తరువాతే ధరణిలో ఏర్పడిన లోపాలను సరిదిద్ది.. రైతులకు న్యాయం చేస్తామన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి .

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో భరోసా కేంద్రం ఏర్పాటు

మెదక్, ఫిబ్రవరి 15:(నేటినిజం ప్రతినిధి):రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు మంత్రి సి. దామోదర రాజనర్సింహ టీజి ంగ్‌కు గురైన మహిళలలు , అమ్మాయిలు ,పిల్లలు లైంగిక వేధింపులకు గురైన అమ్మాయిలకు ,మహిళలకు ,అత్తింటి వారి ఆగడల బారిన పడిన మహిళలు,గృహహింస కు గురైన మహిళల కోసం భరోసా కేంద్రం లో మహిళలకు రక్షణ కోసం, రాత్రి నిద్రించేందుకు వసతి కోసం, కౌన్సిలింగ్ కోసం ,న్యాయ సహాయం కోసం,అవసరమైన వైద్య సదుపాయాలను కల్పించడం కోసం ఆధునిక హంగులతో నూతన భవనాన్ని , పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి సి. దామోదర రాజనర్సింహ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక ఏం. ఎల్. ఏ . ఆతీ . రోహిత్ రావు, తో కలిసి 2 కోట్ల రూపాయలతో నిర్మించిన జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ", షీ" టీ మ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్లాండ్ ఫార్మ సి ఎస్ ఆర్ ఫండ్స్ సౌజన్యంతో అధునాతన భరోసా కేంద్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2022 ఆగస్టు నుంచి ఇప్పటివరకు 135 కేసులు నమోదు అయ్యాయని , వారికి సుమారు 27 లక్షల పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు. కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం చేయలన్నారు. చివరగా జడ్జ్మెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు . భరోసా కేంద్రం లో శారీరకంగా, మానసికంగా, లైంగికంగా సమాజంలో వేధింపులకు గురైన, అత్యాచారాలకు గురైనా బాధితులకు తక్షణం అండగా నిలిచేందుకు, పోక్సో కేసులలో మహిళలకు, పిల్లలకు స్వాంతన చేకూర్చడానికి కౌన్సిలింగ్, రిహాబిలేషన్ సెంటర్ గా ఈ భరోసా కేంద్రం ద్వారా పోలీసులు , మానసిక కౌన్సిలింగ్ నిపుణులు ద్వారా బాధిత మహిళలకు, పిల్లలకు అండగా నిలిచేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. బాధిత మహిళలకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . మానసిక వేదనకు గురికాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రలు లేని జిల్లాలో త్వరలో ఏర్పాటు చేస్తాం అన్నారు. భరోసా కేంద్రంలో మంత్రివర్యులు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డి ఐ జి రెమా రాజేశ్వరీ , జిల్లా ఎస్ పి ఆతీ . బాలస్వామి , డి ఏం ఉ హెచ్ ఓ చందు నాయక్ ,జిల్లా సంక్షేమాధికారిణి బ్రహ్మాజీ ,స్థానిక , మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్ , గ్లాండ్ ఫార్మ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

ప్రాసెసింగ్ సెంటర్‌ల గ్లోబల్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోన్న మెటల్‌బుక్..

హైదరాబాద్, ఫిబ్రవరి 15:గ్లోబల్ మెటల్స్ సప్లై చైన్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన మెటల్‌బుక్, కొత్త బిజినెస్ వర్టికల్స్, ప్రొడక్ట్ కేటగిరీలు, వినియోగదారుల అనుకూల టెక్-ఫస్ట్ యాప్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. జూన్ 2023లో 15 మిలియన్ల డాలర్ల సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్ వఱసందర్భంగా మెటల్‌బుక్ సహ వ్యవస్థాపకుడు రాఘవేంద్ర ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ? తమ విస్తరించిన అంతర్జాతీయ కార్యకలాపాలు, కొత్త మెటల్ కేటగిరీలలోకి ప్రవేశించడం విభిన్న శ్రేణి పరిశ్రమలకు సేవ చేయడంలో తమ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. తాము భవిష్యత్తు దిశగా ప్రయత్నాలు చేస్తున్నప్పుడు, సమగ్రత, ఆవిష్కరణ, కస్టమర్ సెంట్రిక్ విధానం, స్థిరత్వం తమ ఘనమైన పునాది, వృద్ధి, లాభదాయకతను సాధించడానికి తమకు సహాయపడుతుందని తాము భావిస్తున్నామన్నారు.

తాము 4-5 సంవత్సరాల్లో పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) కోసం ప్లాన్ చేయడానికి ముందు మార్కెట్ ఇన్వెస్టర్లకు తగిన ట్రాక్ రికార్డ్ ఉందని నిర్ధారించుకోవాలనుకుంటున్నామన్నారు. 2022లో కంపెనీ సీడ్ రౌండ్‌కు నాయకత్వం వహించిన యాక్సిలర్ వెంచర్స్ ప్రిన్సిపాల్ నందన్ వెంకటాచలం మాట్లాడుతూ? మెటల్‌బుక్, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ప్లేస్ వ్యాపారాలలో ఒకటిగా అవతరించిందన్నారు. వారు తమ గ్లోబల్ ఫుట్‌ప్రింట్‌ను రూపొందించడం, కొత్త వ్యాపారాలను జోడించడం కొనసాగిస్తున్నందున సంతోషిస్తున్నామన్నారు.

ఫౌండమెంటల్‌లో జనరల్ పార్టనర్ శుభంకర్ భట్టాచార్య మాట్లాడుతూ? ఆర్పీ పుల్కిత్, అమన్ నాయకత్వంలో, మెటల్‌బుక్ సర్క్యులర్ ఎకానమీని ఎనేబుల్ చేసే సొల్యూషన్‌ల సూట్‌ను అందించడం ద్వారా మెటల్ పరిశ్రమకు అత్యంత ప్రసిద్ధ వన్-స్టాప్-షాప్‌గా వికసించిందన్నారు. వారు తమ మార్కెట్‌లో అగ్రగామి స్థానాన్ని పెంచుకోవడం చూసి సంతోషిస్తున్నామన్నారు.

అవును బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నియామకాలే పూర్తి చేస్తున్నాం..!

-బీఆర్ఎస్ సర్కారు చేపట్టిన నియామకాలే పూర్తి చేస్తున్నాం

-శాసనసభ సాక్షిగా ఒప్పుకొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 15:'ఔను, మేం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ల నియామకాలను ఇప్పుడు చేపడుతున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తాము గానీ, తమ సీఎం గానీ ఎక్కడా నోటిఫికేషన్లు ఇచ్చినట్టు చెప్పలేదని కుండ బద్దలు కొట్టారు. ఈ మేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన నియామకాలకు ఇప్పుడు పత్రాలు అందిస్తూ.. ఆ నియామకాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంటున్నదని చురకలు అంటించారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం. తాము నోటిఫికేషన్లు ఇవ్వలేదని ఒప్పుకొంటూనే 'బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నిన్ననే వార్నింగ్ ఇచ్చాం.. అయినా వారు మారడం లేదు' అన్నారు.

ఢిల్లీ అలీపూర్‌లో ఘోర అగ్నిప్రమాదం.. 11 మంది దుర్మరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:దేశ రాజధాని ఢిల్లీ అలీపూర్‌లోని మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో ఇప్పటి వరకు 11 మంది దుర్మరణం చెందారు. ఓ పేయింట్ పరిశ్రమలో గురువారం సాయంత్రం మంటలు చెలరేగాయి. మంటలు సమీపంలోని దుకాణాలతో పాటు ఇండ్లకు వ్యాపించాయి. అలీపూర్‌లోని దయాల్‌పూర్ మార్కెట్‌లోని ఫ్యాక్టరీలో 11 మంది కాలిపోయిన మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదంలో ఒక పోలీసు సహా నలుగురు గాయపడి చికిత్స పొందుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరో ఇద్దరు అగ్నికీలల్లో చిక్కుకపోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. గురువారం సాయంత్రం 5.25 గంటలకు అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం గురించి సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకొని నాలుగు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

అయితే, మంటల చెలరేగడానికి ముందు ఫ్యాక్టరీలో పేలుడు శబ్దం వినిపించింది. అక్కడ నిల్వ ఉంచిన రసాయనాలతో పేలుడు సంభవించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

అత్తాపూర్ లో ఎస్సెనుషియా సెలూన్ లాంజ్ ను ప్రారంభించనున్న ఎంపీ రంజిత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 15: హైదరాబాదీలకు సరికొత్త అనుభూతిని అందించేందుకు విలాసవంతమైన సెలూన్ అత్తాపూర్ లో ఎంట్రీ ఇచ్చేసిందని టెలివిజన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షరీఫ్ అన్నారు అంతర్జాతీయ బ్రాండ్‌లతో అందం, వ్యక్తిగత సౌందర్యం, కేశ సంరక్షణలో సేవలు అందించేందుకు ఎస్సెనుషీయా సెలూన్ లాంజ్ అత్తపూర్‌లో ఈనెల 16వ తేదీన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆయన చెప్పారు.

ఇక్కడ హెయిర్ కటింగ్, స్టైలింగ్, కలరింగ్, ఫేషియల్, చేత ులను, పాదాలను అందంగా తీర్చిదిద్దే పద్ధతి, స్కిన్ కేర్.. ఇలాంటి సర్వీసులు స్త్రీ, పురుషులకు అందిస్తున్నారు. అని ఆయన అన్నారు. కొత్త టెక్నాలజీతో కూడిన సెలూన్ ఇంటీరియలర్‌లు, అధునాతన సీటింగ్, ఇటాలియను థీమ్ వంటివి కస్టమర్ లకు ఎంతో అనుకూలంగా ఉంటా యి.

అంతేకాదు సెలూ న్ లో నెయిల్ టెన్షన్స్, జెల్ పాలిష్, రిఫిల్స్ వంటి అనేక సేవలను అందిస ్తన్నారు. స్నేహపూర్వకమైన వాతావ రణాన్ని కల్పించడంలో ఎస్సెనుషియా సిబ్బంది ముందుంటారని ఎస్సెనుషి యా యజమానురాలు స్వాతిరెడ్డి చెప్పారు.. కాఫీ లేదా జ్యూస్ తాగుతూ, ఆహ్లాదకరమైన సంగీతం వింటూ ఎస్సెనుషియా సర్వీసులు అందుకునే అవకాశం ఇక్కడ మాత్రమే లభిస్తుందని వర్ధమాన నటుడు సోహెల్ అన్నారు సాధారణంగా మగవాళ్ళు అందానికి ప్రాధాన్యం ఇవ్వరు కానీ తమ సెలూన్ ను సందర్శించిన వాళ్ళు మరో పది మందికి చెప్పేలా తమ సేవలుంటాయని చెప్పారు. చిన్నచిన్న లోపాలు కూడా బయటకి కనిపించకుండా చేసేందుకు హెయిర్ బ్రష్, హెచ్‌డీ మేకప్ టెక్నిక్స్ ఉపయోగిస్తున్నారని సినీ, టీవీ నటి సునీత అన్నారు. స్పెషల్ మేకప్‌తో పెండ్లికూతురును అందాల రాణిగా తీర్చిదిద్దుతున్నట్లు ఆమె తెలిపారు. గోళ్లకు మెరుగులు, మీ గోళ్ల అందాన్ని ఇనుమడింపజేసేందుకు పెయింట్, డెకొరేట్ వంటి నెయిల్ ఆర్ట్ సేవలు ఇక్కడ లభిస్తున్నాయని ఆమె తెలిపారు.

నేటి కందం- నేటికీ అందం

శ్రీకరములతో నొప్పెడి
రాకాశశి వంటి నవతెలంగాణము-ప్ర
త్యేక సురాష్ట్రముగ నిలుప
లోకస భామోద మిదెను రుచిరమ్మొప్పన్

(18-2-2014 తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర బిల్లుకు లోకసభనఆమోదం తెలిపిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

డబ్బులు ముడితే జబ్బులు వస్తాయా !

ఆదిమానవుడు తనకు అవసరమైన సరుకులు పొందడానికి ''వస్తు మార్పిడి'' పద్ధతి ద్వారా సమకూర్చుకునే వాడు. కాలక్రమంలో నరుడు తన సౌలభ్యం కోసమంటూ కొన్ని వేల సంత్సరాలుగా కరెన్సీ నోట్లు, నాణాలను ప్రవేశపెట్టి వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నాడు. మానవుడి జీవితంలో కరెన్సీ అతి ప్రధాన భాగమైంది. అనునిత్యం కరెన్సీని తప్పక వాడే పరిస్థితి వచ్చింది. ప్రతి రోజు కరెన్సీ చేతులు మారడం అనివార్యమైంది. ప్రపంచ దేశాల్లో అన్ని వర్గాల ప్రజలు కరెన్సీ నోట్లను, నాణాలను తమ తమ స్థాయిలను బట్టి వినియోగిస్తున్నారు. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలన్నింటిలో కరెన్సీ కాలుష్యము పెనుప్రమాదంగా మారుతోంది. ముఖ్యంగా అధిక జనాభాగల ఇండియాతో పాటు ఇతర పేద దేశాల్లో దీని ప్రతికూల ప్రభావం ఎక్కువగా ఉంది.

లక్షల చేతులు మారే కరెన్సీ:

కరెన్సీ నోట్లను పేపర్, కాటన్ లేదా ప్లాస్టిక్‌లతో తయారుచేస్తున్నారు. నాణాలు మాత్రం మిశ్రమ లోహాలతో తయారవుతాయి. కరెన్సీ వివిధ వర్గాల ప్రజల చేతులు మారినపుడు ఒకరి నుండి మరొకరికి వ్యాధికారక సూక్ష్మజీవులు చేరే ప్రమాదం ఎదురవుతోంది. అపరిశుభ్ర వాతావరణం, చేపల మార్కెట్, మటన్ చికెన్ మార్కెట్, దుమ్ము దూళిలో పనిచేసే వారు, రోడ్ల వెంట అమ్మకాలు జరిపే దుకాణాదారులు, ఆసుపత్రి పరిసరాలు, మునిసిపాలిటీ కార్మికులు మె?దలగు వారి చేతుల మీదుగా కరెన్సీ మారితే, హానికారక సూక్ష్మజీవులు వ్యాపించి అనేక అనారోగ్యాలకు కారణం కావచ్చనే వాస్తవం విస్మయాన్ని కలుగచేస్తోంది. సూక్ష్మజీవులతో కరెన్సీ కలుషితం కావటానికి కారణాలుగా దగ్గులు, తుమ్ములు, లాలాజలంతో నోట్ల లెక్కింపు, అపరిశుభ్ర ప్రదేశాల్లో పెట్టడం, అనేక రోజులు దాచి ఉంచటం, అవగాహనాలోపం లాంటి అంశాలను చెప్పవచ్చు. అపరిశుభ్రత, గాలిలో తేమ, ఉష్ణోగ్రత, అతినీలలోహిత కిరణాలు, గాలి నాణ్యత, సూక్ష్మజీవులు జీవించే కాలం లాంటివి కూడా కరెన్సీ కాలుష్యాన్ని ప్రభావితం చేస్తాయి. కొన్ని సూక్ష్మజీవులు అతిశీతల, అతి ఉష్ణోగ్రతలను కూడా తట్టుకొనుటతో సమస్య తీవ్రత రెట్టింపు అవుతున్నది.

కరెన్సీ కాలుష్యానికి కారణాలు:

కరెన్సీ కాలుష్యానికి కారణమైన సూక్ష్మజీవుల్లో వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్, ఫంగి, ఈస్ట్ మె?దలగు పరాన్నజీవులు, కొన్ని రసాయనాలు వస్తాయి. కాటన్, పేపర్ కరెన్సీ, నాణాల ద్వారా ఈ కాలుష్య వ్యాప్తి మరింత ఎక్కువగా ఉంటుంది. తక్కువ విలువగల నోట్లు, నాణాల (5-,10-, 20-, 50-, 100-) వాడకం అధికంగా ఉండటం వల్ల కరెన్సీ కాలుష్యం వేగంగా వ్యాపిస్తుంది. మార్కెట్‌లో తిరుగుతున్న కరెన్సీలో 60 నుండి దాదాపు 100 శాతం కాలుష్యానికి గురికావటం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. వివిధ దేశాలలో జరుగుతున్న పరిశోధనల ఫలితాలను బట్టి దాదాపు 93 రకాలైన వ్యాధికారక సూక్ష్మజీవులు కరెన్సీ ద్వారా వ్యాపిస్తున్నాయని విదితమయ్యింది. భోపాల్ నగరంలో జరిగిన పరిశోధనల్లో 94% కరెన్సీ కలుషితమైందని రుజువైంది. కరెన్సీలోని ఈ సూక్ష్మజీవులు కొన్ని గంటలు, రోజులు, నెలలు జీవిస్తున్నందున మన ఆరోగ్యం ప్రమాదంలో చిక్కుకోబోతున్నది. ముఖ్యమైన వ్యాధికారక బ్యాక్టీరియాలో ఎంటెరోబాక్‌ఇటీరియేసీ, వైబ్రోకలరో, బాసిల్లస్ యస్‌పి, స్టఫైలోకోకస్ యస్‌పి, మైకోబాక్టీరియమ్ ట్యుబర్‌క్యులోసిస్, మైక్రోకోకస్ యస్‌పి, కొరినెబాక్టీరియమ్ యస్‌పి, స్ట్రెప్టోకోకస్ యస్‌పిపి, ఎస్‌చెరీసియా కోలి, క్లిబ్సియెల్లా యస్‌పిపి, సూడోమెనాస్ ఆరుజినోసా, సాల్మెనెల్లా కలరోసిస్, యస్. ఆరెస్ లాంటివి వస్తాయి. వ్యాధికారక వైరస్‌లలో కరోనా, కాగ్సాకీ, ఇన్‌ఫ్లుయెంజా, రీనో, అస్ట్రో, హెచ్‌ఏవి, పోలియో, రోటా, హెర్పస్ వైరస్ లాంటివి గుర్తించబడినవి.

కరెన్సీ కాలుష్య దుష్ప్రభావాలు:

ఈ వ్యాధికారక సూక్ష్మ జీవుల వ్యాప్తితో జ్వరం, ఫుడ్ పాయిజన్, మూత్ర, జీర్ణనాళ, శ్వాసకోశ, చర్మ వ్యాధులు వస్తాయి. విరోచనాలు, వాంతులు, న్యూనియా సర్వసాధారణంగా కనిపిస్తాయి. న్యుమోనియా, ఇమ్యూన్ వ్యవస్థపై ప్రభావం గమనించబడింది. వీటిలో కొన్ని సూక్ష్మజీవులు ఆంటిబయాటిక్ మందులకు కూడా లోంగకుండా నిరోధకతను కలిగి ఉన్నాయి.

నివారణ మార్గాలు:

కరెన్సీ కాలుష్యాన్ని తగ్గించుటకు అనేక చర్యలు తీసుకోవల్సిన సమయం ఆసన్నమైందని గమనించాలి. కరెన్సీ వాడకాన్ని తగ్గించి ఆన్‌లైన్‌లో లేదా యిఓ కార్డులు వాడుతూ నగదు బదిలీ చేయడాన్ని ప్రోత్సహించాలి. పాత కరెన్సీని దఫాల వారీగా శుభ్రపరచాలి అతిపాత నోట్లను మార్కెట్ నుండి తొలగించాలి. కాటన్, పేపర్ నోట్లకు బదులుగా ప్లాస్టిక్ కరెన్సీని ప్రవేశపెట్టాలి. ఉగ్రవాదులు కరెన్సీని కలుషితం చేసే అవకాశాన్ని తోసిపుచ్చరాదు. కరెన్సీ ముట్టుకున్న ప్రతిసారి చేతులను సబ్బుతో శుభ్రపరచు కోవాలి. నోట్లు లెక్కించినపుడు ఉమ్మి వాడరాదు. షూ, సాక్స్, కార్పెట్ లాంటి అపరిశుభ్ర ప్రదేశాల్లో కరెన్సీని దాయరాదు. నాణాలు లేదా నోట్లను నోట్లో పెట్టుకొనుట అతి ప్రమాదకరం. పిల్లలను కరెన్సీకి దూరంగా ఉంచాలి.

అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న మన దేశంలో కరెన్సీ కాలుష్యం మరో ప్రమాదంగా మారక పూర్వమే మేల్కొని తగు చర్యలు తీసుకుంటూ అభివృద్ధి పథంలో పయనించేందుకు అందరిలో అవగాహన కలిగిస్తూ ముందుకు సాగుదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

వరల్డ్ గవర్నమెంట్స్ సమిట్ 2024లో పాలుపంచుకున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:దుబయి పాలకుడు మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) యొక్క ఉపాధ్యక్షుడు, ప్రధాని, రక్షణ మంత్రి అయినటువంటి శ్రీ శేఖ్ మొహమ్మద్ బిన్ రాశిద్ అల్ మక్తూమ్ ఆహ్వానించిన మీదట ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2024 ఫిబ్రవరి 14వ తేదీ నాడు దుబయి లో జరిగిన వరల్డ్ గవర్నమెంట్స్ సమిట్ లో గౌరవ అతిథి గా పాల్గొన్నారు. ఈ శిఖర సమ్మేళనం యొక్క ఇతివృత్తం "భావి ప్రభుత్వాల కు రూపురేఖల ను కల్పించడం" పై ఆయన విశిష్ట కీలకోపన్యాన్ని ఇచ్చారు. 2018 సంవత్సరం లో జరిగిన వరల్డ్ గవర్నమెంట్స్ సమిట్ లో కూడా ప్రధాన మంత్రి గౌరవ అతిథి గా ఉన్నారు. ఈ సారి జరిగిన శిఖర సమ్మేళనం లో పది మంది అధ్యక్షులు మరియు పది మంది ప్రధాన మంత్రులు సహా ఇరవై మంది ప్రపంచ నేత లు పాలుపంచుకొన్నారు. ఈ ప్రపంచ సభ లో నూట ఇరవై కి పైగా దేశాల కు చెందిన ప్రభుత్వాల కు మరియు ప్రతినిధుల కు ప్రాతినిధ్యం ఉండింది.

ప్రధాన మంత్రి తన ప్రసంగం లో, పాలన తాలూకు స్వభావం మారుతూ ఉన్న విషయమై తన అభిప్రాయాల ను వెల్లడించారు. "కనీస స్థాయి ప్రభుత్వం, గరిష్ఠ స్థాయి పాలన" అనే సూత్రం పై ఆధారపడి భారతదేశం లో పరివర్తన ప్రధానమైనటువంటి సంస్కరణ లు అమలవుతున్నాయి అని ఆయన ప్రముఖం గా పేర్కొన్నారు. సంక్షేమాన్ని, అన్ని వర్గాల ప్రజల ను కలుపుకొని పోవడాన్ని మరియు స్థిరత్వాన్ని పెంపొందింప చేయడం కోసం డిజిటల్ సాంకేతికత ను దేశం ఏ విధం గా ఉపయోగించుకొన్నదీ ఆయన వివరిస్తూ, పాలన లో మానవ కేంద్రిత వైఖరి ఎంతైనా అవసరం అంటూ పిలుపు ను ఇచ్చారు. అన్ని వర్గాల ను కలుపుకొని ముందుకు సాగిపోయేటటువంటి ఒక సమాజాన్ని ఆవిష్కరించడం కోసం ప్రజల భాగస్వామ్యం, వరుస లో నిలబడిన ఆఖరు వ్యక్తి కి సైతం ప్రభుత్వ పథకాల తాలూకు ప్రయోజనాల ను అందించడం మరియు మహిళల నాయకత్వం లో అభివృద్ధి ని సాధించడం అనే అంశాల పై భారతదేశం శద్ధ వహిస్తోంది అని కూడా ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచం పరస్పరం సంధాన పూర్వకమైనటువంటి స్వభావాన్ని కలిగి ఉండడం వల్ల రాబోయే కాలం లోని సవాళ్ళ ను పరిష్కరించడం కోసం ప్రభుత్వాలు ఒకదాని తో మరొకటి సహకరించుకొంటూను, ఒకదాని నుండి మరొకటి నేర్చుకొంటూను ఉండాలి అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. పాలన అనేది అన్ని వర్గాల ను కలుపుకొని పోయేది గాను, సాంకేతికం గా సమర్థమైంది గాను, స్వచ్ఛమైందిగాను మరియు పారదర్శకమైందిగాను, అలాగే కాలుష్య రహిత విధానాల కు ప్రాధాన్యాన్ని ఇచ్చేదిగాను ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన ఉద్ఘాటించారు. ఇదే సందర్భం లో, ప్రభుత్వాలు ప్రజల కు సేవ చేసే విషయం లో అవి అనుసరించే వైఖరి లో భాగం గా జీవన సౌలభ్యం, న్యాయ సౌలభ్యం, గతిశీలత సౌలభ్యం, నూతన ఆవిష్కరణ సంబంధి సౌలభ్యం, ఇంకా వ్యాపార నిర్వహణపరమైన సౌలభ్యం లకు పెద్దపీట ను వేసి తీరాలి అన్నారు. జలవాయు పరివర్తన సంబంధి కార్యాచరణ పట్ల భారతదేశం అచంచలమైనటువంటి నిబద్ధత ను కలిగి ఉంది అని ఆయన విడమరచి చెబుతూ, సుస్థిరమైన ప్రపంచాన్ని ఆవిష్కరించడం కోసం మిశన్ ఎల్ఐఎఫ్ఇ (పర్యావరణ మిత్రపూర్వకం అయినటువంటి జీవనశైలి) లో చేరవలసింది గా జనబాహుళ్యాని కి పిలుపు ను ఇచ్చారు.

కిందటి సంవత్సరం లో జి-20 కి అధ్యక్ష బాధ్యత ను నిర్వర్తించిన భారతదేశం, ఆ క్రమం లో పోషించిన నాయకత్వ పాత్ర ను గురించి, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక అంశాల ను గురించి, సవాళ్ల ను గురించి సుదీర్ఘం గా ప్రధాన మంత్రి వివరించారు. ఈ సందర్భం లో, గ్లోబల్ సౌథ్ (వికాస శీల దేశాలు) ఎదుర్కొంటున్న అభివృద్ధి సంబంధి సమస్యల ను ప్రపంచ రంగస్థలం మీదకు తీసుకు రావడం లో భారతదేశం చేసిన ప్రయాసల ను ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. బహుళ పక్ష సంస్థల లో సంస్కరణల ను తీసుకురావాలని ఆయన పిలుపును ఇస్తూ, అవి తీసుకొనే నిర్ణయాల లో గ్లోబల్ సౌథ్ కు ఇప్పటి కంటే ఎక్కువ ప్రాధాన్యం దక్కాలి అని కోరారు. భారతదేశం ఒక "విశ్వ బంధు" గా తాను పోషిస్తున్నటువంటి భూమిక లో ప్రపంచ పురోగతి కి తన వంతు కృషి ని సాగిస్తూనే ఉంటుంది అని ఆయన స్పష్టంచేశారు.

జిఇఎం సేకరణలో అగ్ర స్థానాన్ని తిరిగిపొందిన బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ఆర్థిక సంవత్సరం 2023-24 పెట్టుకున్న లక్ష్యాన్ని దాటుకుని గవర్నమెంట్ ఇ-మార్కెట్ ప్లేస్ (జిఇఎం- ప్రభుత్వ ఇ-మార్కెట్) సేకరణలో విశిష్టమైన మైలురాయిని బొగ్గు మంత్రిత్వ శాఖ సాధించింది. ఫిబ్రవరి 14, 2024 నాటికి జిఇఎం ద్వారా సేకరణ వార్షిక లక్ష్యం రూ. 21,325 కోట్లను 300% న్ని మించి, రూ. 63,890 కోట్లకు పెరిగింది.

ఈ అసాధారణ విజయంతో జిఇఎం సేకరణలకు సంబంధించి కేంద్ర మంత్రిత్వ శాఖలన్నింటిలో బొగ్గు మంత్రిత్వ శాఖ అగ్రాన నిలిచింది. అదనంగా, అన్ని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిలో (సిపిఎస్ ఇలు) కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) తన అగ్ర స్థానాన్ని నిలుపుకుంది.

జిఇఎం సేకరణలో ఈ విశేషమైన పెరుగుదల మంత్రిత్వ శాఖ అంకితభావాన్ని పట్టి చూపడమే కాక బొగ్గు ప్రభుత్వ రంగ సంస్థలతో ఆరోగ్యవంతమైన సహకారాన్ని తోడ్పాటును నొక్కి చెబుతుంది. వాటి సానుకూల భాగస్వామ్యమే జిఇఎం సేకరణ విజయగాథకు ప్రధానచోదక పరికరంగా నిలిచి, భారతదేశంలోని బొగ్గు రంగంలో కీలక భాగస్వాములుగా తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి.

సిఐఎల్/ ఎన్ఎల్‌సిఐఎల్ సహా భాగస్వాములందరికీ ఈ చారిత్రిక మైలురాయిని సాధించేందుకు చేసిన అవిశ్రాంత కృషి, అంకితభావానికి బొగ్గు మంత్రిత్వ శాఖ కృతజ్ఞతలు తెలిపింది. ఈ విజయం జిఇఎం సేకరణ దిశగా బొగ్గు మంత్రిత్వ శాఖ అంకితభావాన్ని ప్రదర్శించడమే కాక ప్రభుత్వ సేకరణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడంలో భవిష్యత్తులో జరిగే కృషికి ప్రమాణాలను నిశ్చయిస్తుంది.

కొత్త దంపతులకు జగన్ ఆశీర్వాదం



కర్నూలు, ఫిబ్రవరి 15: ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. గురువారం ఉదయం కోడుమూరురోడ్డులోని కింగ్స్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకలో వరుడు పవన్ కళ్యాణ్ రెడ్డి, వధువు కీర్తన రెడ్డిలకు సీఎం జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఉదయం తొలుత గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారాయన. అక్కడి నుంచి కోడుమూరురోడ్డులోని వివాహ వేదికకు వెళ్లారు. అక్కడ వివాహ వేడుకకు హాజరై.. నూతన వధువరులను ఆశీర్వదించారు.

అంతకు ముందు ఉదయం గన్నవరం ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు ఉదయం 11.00 గంటలకు చేరుకున్నారు. ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్.విజయరావు, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్, బనగానపల్లి శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు డా.సుధాకర్ తదితరులు స్వాగతం పలికారు.

సాయంత్రం ఫిరంగిపురంలో వాలంటీర్లకు అవార్డుల ప్రధానోత్సవం ..

గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో నేటి సాయంత్రం సీఎం జగన్ ఇవాళ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అత్యుత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. 175 నియోజకవర్గాలలో 875 మంది వాలంటీర్లకు సేవావజ్ర పురస్కారాలు అందిస్తారు. బ్యాడ్జ్, మెడల్, 45,000 రూపాయల నగదు ఇస్తారు. 4,150 మందికి సేవారత్న పురస్కారాలు అందిస్తారు.

ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని పెంచింది. సేవా వజ్ర పురస్కారం మొత్తం గతంలో రూ.30 వేలు ఉండగా నేటి నుంచి రూ.45 వేలు అందుతాయి. సేవా రత్నకు రూ.20 వేల పురస్కారం ఉండగా నేటి నుంచి రూ.30 వేలకు పెరుగుతుంది. సేవా మిత్ర పురస్కారానికి అందించే రూ.10 వేలను రూ.15 వేలకు పెంచారు. ఏపీలో మొత్తం 2,55,464 మందికి రూ.392.05 కోట్ల నగదు పురస్కారాలు అందించనున్నారు.

ముంబై విమానాశ్రయంలో ఎయిర్ స్పేస్ రద్దీని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:కోవిడ్ తర్వాత ప్రయాణాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయడంతో విమానాశ్రయాలకు వచ్చి పోతున్న విమానాల సంఖ్య గణనీయంగా పెరిగింది. విమానాల రాకపోకలు పెరగడంతో ఎయిర్ స్పేస్ రద్దీ కూడా అదే స్థాయిలో పెరిగింది. దేశంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలలో ముంబై విమానాశ్రయం ఒకటిగా ఉంది. విమానాల రాకపోకలు పెరగడంతో ముంబై విమానాశ్రయం రన్‌వేల సామర్థ్యానికి మించి రద్దీ పెరిగింది. దీంతో ముంబై విమానాశ్రయంలో ఎయిర్ స్పేస్ రద్దీ ఏర్పడింది. దీని వలన దిగడానికి అనుమతి లభించకపోవడంతో విమానాలు దాదాపు 40-60 నిమిషాల పాటు నగరం మీదుగా చక్కర్లు కొట్టాల్సి వస్తోంది.

సాధారణంగా ఒక విమానం గంటకు సగటున 2000 కిలోల ఇంధనాన్ని వినియోగిస్తుంది. ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే ఎక్కువ సమయం ఆకాశంలో ఎక్కువ సమయం చక్కర్లు కొట్టడం వల్ల ఇంధనం అనవసరంగా ఖర్చు అవుతుంది. 40 నిమిషాల ప్రదక్షిణ సమయానికి 1.7 కిలోలీటర్ల జెట్ ఇంధనం (సుమారు రూ. 1.8 లక్షలు) వరకు ఇంధనం వృథా అవుతోంది. . వరకు గాలిలో 60 నిమిషాల ప్రదక్షిణ సమయం కోసం.దాదాపు 2.5 కిలోలీటర్ల జెట్ ఇంధనం (సుమారు రూ. 2.6 లక్షలు) అవసరం ఉంటుంది. ఇంధన ధరల పెరుగుదల అంతిమంగా వినియోగదారులపై పడుతుంది. ఇది విమానాశ్రయాల కార్యకలాపాల సామర్థ్యంపై కూడా ప్రభావం చూపుతుంది, విమానాలు ఎక్కువ సేపు వేచి ఉండాల్సి ఉంటుంది. వీటివల్ల చోటు చేసుకునే విపరీతమైన జాప్యాలు ప్రయాణికులు, విమానయాన సంస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి.

ఎయిర్ స్పేస్ రద్దీని పరిష్కరించడానికి అమలు చేయాల్సిన చర్యలపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక అధ్యయనం నిర్వహిం చింది. విమానాల రాకపోకలు ఎక్కువగా ఉండే 6 గంటల హై ఇంటెన్సిటీ రన్‌వే ఆపరేషన్స్ (0800 గంటల నుండి 1100 గంటల వరకు,1700 వరకు 2000 గంటలు) కాలంలో గంట కాలంలో రాకపోకలు సాగించే విమానాల సంఖ్య రోజులో మిగిలిన 18 గంటలలో గంటకు అనుమతించబడిన విమాన ట్రాఫిక్‌కు దాదాపు సమానంగా ఉందని అధ్యయనంలో గుర్తించారు. ఈ సమయంలో సాధారణ విమానాలు, మిలటరీ విమానాల కార్యకలాపాలు కూడా ఎలాంటి పరిమితులు లేకుండా సాగుతున్నాయి. . అంతేకాకుండా, విలోమ రన్‌వేలు ఉన్నందున, షెడ్యూల్ చేయని విమానాల నిర్వహణ రద్దీ సమయాల్లో విమాన ట్రాఫిక్ రద్దీ మరింత పెంచుతుంది.

ముంబై విమానాశ్రయం పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నప్పుడు రద్దీ ఏర్పడడానికి గల కారణాలను అధ్యయనంలో గుర్తించారు. (తి) విమానాశ్రయ ఆపరేటర్ పరిమిత సమయ మార్జిన్‌లతో ఎక్కువ స్లాట్‌లు జారీ చేయడం , (తితి) విమాన సంస్థలు స్లాట్ల సమయాన్ని పాటించక పోవడం (తితితి) రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో షెడ్యూల్ చేయని కార్యకలాపాలను అనుమతించడం వల్ల రద్దీ ఏర్పడుతుందని గుర్తించారు. స్లాట్లను కేటాయించడానికి, స్లాట్లు సక్రమంగా అమలు జరిగేలా చూసే బాధ్యత సంబంధిత . ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్ పై ఉంటుంది. రద్దీ సమస్యను పరిష్కరించడానికి, ఎయిర్ ట్రాఫిక్ కదలికలను క్రమబద్ధీకరించడానికి, నియంత్రించడానికి ఆపరేటర్ ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

అయితే, ముంబై విమానాశ్రయంలో ముందస్తు చర్యలు అమలు కాకపోవడంతో రద్దీ ని నియంత్రించడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగవలసి వచ్చింది. ఎయిర్ నావిగేషన్ సర్వీస్ ప్రొవైడర్ హోదాలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్‌కు నోటీసు రూపంలో ఎయిర్మెన్ (నోటామ్స్) రూపంలో ఆదేశాలు జారీ చేసింది. 2024 జనవరి 2,న నోటీసులు జారీ అయ్యాయి. దీని ప్రకారం విమానాల రాకపోకలు ఎక్కువగా ఉండే సమయంలో (అంటే 0800 గం- 1100 గం., 1700 - 2000 గం డ 2115 గంటలు -2315 గం) ఎయిర్ ట్రాఫిక్ కదలికలను (ఐఓ) గంటకు 46 నుండి 44 వరకు పరిమితం చేసింది. మిగిలిన సమయంలో గంటకు 46 నుంచి 44 వరకు రాకపోకలను అనుమతిస్తారు. సాధారణ విమానయాన విమాన కార్యకలాపాలు కూడా పరిమితంగా జరుగుతాయి. అన్ని విమానయాన సంస్థలు నిర్దేశించిన పరిమితులకు లోబడి కార్యకలాపాలు సాగించేలా ముంబై విమానాశ్రయ ఆపరేటర్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తీసుకున్న ఈ చర్య వల్ల ముంబై విమానాశ్రయంలో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగదు. గగనతల భద్రత, కార్యకలాపాల సామర్థ్యం , ప్రయాణికుల సంతృప్తి పెరుగుతుంది.

విమానాశ్రయ ఆపరేటర్లు, ఎయిర్‌లైన్స్ రెండింటి అవసరాల మధ్య సమతుల్యతను సాధించడానికి జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది

నరసరావుపేటలో ఇద్దరు బాలికలపై అత్యాచారం ..

అమరావతి, ఫిబ్రవరి 15:పల్నాడు జిల్లా నరసరావుపేటలో దారుణం జరిగింది. కొందరు యువకులు ఇద్దరు బాలికలకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం జరిపిన ఘటన జిల్లాలో సంచలనం కలిగిస్తుంది. నరసరావుపేటలో బుధవారం సాయంత్రం నుంచి ఇద్దరు బాలికలు కనిపించకుండా పోయారు. దీంతో కంగారు పడ్డ వారి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదృశ్యం కేసును నమోదు చేసి అప్రమత్తమయ్యారు.

సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అన్ని పోలీసు స్టేషన్లకు సమాచారం అందించడంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ దశలో ఇద్దరు బాలికలు గృహ నిర్బంధంలో ఉన్నట్లు గురువారం నాడు గుర్తించిన పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి బాలికలను కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. యువకులు శీతల పానీయంలో మత్తుమందు కలిపి బాలికలకు ఇవ్వడంతో వాటిని తాగిన ఇద్దరూ స్పృహ పడిపోవడంతో వారిని గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

ఎన్నికల విధులు పట్ల అలసత్వం వద్దు-కలెక్టర్ మనజీర్

అమరావతి, ఫిబ్రవరి 15:ఎన్నికల విధులు పట్ల అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ అన్నారు. గురువారం పర్యటన లో భాగంగా నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో రికార్డులు, వివిధ స్థాయి అధికారుల పనితీరును పరిశీలించారు.

కొత్తగా చేర్పులు, మార్పులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.ఓటర్ నమోదులో ఫారం 6 తీసుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని తహసిల్దార్ కు సూచించారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఉండాలని, ఆర్ఓలు, ఏఆర్ఓలు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం నరసన్నపేట సచివాలయాన్ని పరిశీలించి పౌరు సేవల పై ఆరా తీశారు.

కాలుష్యాన్ని నియంత్రించే వరకు ఉద్యమిస్తాం.. విద్యార్థులతో మానవహారం

అమరావతి, ఫిబ్రవరి 15: ఎన్టీటీపీఎస్, ఏపీ జెన్ కో యాజమాన్యాలు దిగివచ్చి కాలుష్యాన్ని నియంత్రించే వరకు ఉద్యమిస్తామని వక్తలు పునరుద్ఘాటించారు. ఇబ్రహీంపట్నం లోని ముత్తవరపు వెంకటేశ్వరరావు కల్యాణ మండపంలో గురువారం ఎన్టీటీపీఎస్ కాలుష్య నియంత్రణ పోరాట సమితి పేరుతో సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి కాలుష్య ప్రభావిత గ్రామాల నుంచి ప్రజలు, వేంధావులు, న్యాయవాదులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాలుష్య ప్రభావిత గ్రామాలపై ఎన్టీటీపీఎస్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం ఇచ్చిన ఏ హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. కాలుష్యం ధాటికి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నా, ప్రాణాలు పోతున్నా మెడికల్ క్యాంపులు నిర్వహించడం లేదన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న గ్రామాల్లో పర్యావరణాన్ని కాపాడటానికి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీటీపీఎస్, ఏపీ జెన్ కో కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాలుష్యాన్ని నియంత్రించాలని, ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎన్టీటీపీఎస్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వేరుశనగ పంటకు కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్ర ప్రభుత్వం వేరుశనగ పంట కు కనీస మద్దతు ధర కల్పించకపోవడంపై ఎమ్మెల్సీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లో రైతుల నిరసనలపై ఆమె స్పందించారు. వేరుశనగ పంటకు కనీస మద్దతు ధర రూ.6,377 ఉండగా నాలుగు నుంచి ఐదు వేలకే కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని సభలో ప్రత్యేకంగా ప్రస్తావించడానికి శాసనమండలి చైర్మన్ అనుమతి కోరుతూ లేఖ రాశారు. దళారీ వ్యవస్థను పారద్రోలి రైతుల ప్రయ

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాబోదు

–తేల్చిచెప్పిన లోక్‌సభ సభ్యురాలు సుప్రియా సూలే

న్యూ డిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాబోదని ఆ పార్టీ లోక్‌సభ సభ్యురాలు సుప్రియా సూలే తేల్చిచెప్పారు. తమ వర్గం ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాదని.. మహా వికాస్ అఘాడిలో భాగంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని సూలే స్పష్టం చేశారు. పార్టీ అధినేత శరద్ పవార్ నివాసంలో జరిగిన సమావేశం అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈరోజు జరిగిన సమావేశం ర్యాలీకి సంబంధించి చిందని, ర్యాలీలో ప్రసంగించే నాయకుల పేర్ల గురించి చర్చ జరిగినట్లు ఆమె చెప్పారు. కాంగ్రెస్లో ఎన్సీపీ విలీనం కానుందన్న వార్తల నేపథ్యంలో సుప్రియా సూలే ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు.శరద్ పవార్ నివానంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రులు అనిల్ దేశ్ముఖ్, రాజేశ్ తోపేతో పాటు ఎంపీలు అమోల్ కోల్హే, శ్రీనివాస్ పాటిల్తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్లో తమ వర్గం విలీనమయ్యే అవకాశం కూడా లేదని, తప్పుడు వార్తలను నమ్మవద్దని అనిల్ దేశ్ ముఖ్ సూచించారు. కొత్త ఎన్నికల గుర్తు పొందాలని నిర్ణయించి నట్లు తెలిపారు. కొత్త పేరు–కొత్త గుర్తుతో ప్రజల్లోకి వస్తామని పేర్కొన్నారు.కాగా.. ఎన్సీపీకి మొత్తంగా 53 మంది ఎమ్మెల్యేలు ఉండగా, అజిత్ వర్గంగా చీలిన తర్వాత ఎన్సీపీపై శరద్ పవార్ నియంత్రణ కోల్పోతూ వచ్చారు. ప్రస్తుతం ఆయన వెంట 12మంది ఎమ్మెల్యేలే ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ ఎవరిదనే విషయమై రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని ఇటీవలే కేంద్ర ఎన్నికల సంఘం పరిష్కరించింది. అజిత్ పవార్ నేతృత్వంలోని వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తించింది. ఆ పార్టీ ఎన్నికల గుర్తు గడియారం వారికే కేటాయించింది. శరద్ వర్గానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ– శరద్ చంద్ర పవార్ అనే పేరు ఖరారు చేసింది.

కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీల జాబితాను ప్రకటించిన కాంగ్రెస్

–తెలంగాణ నుంచి మాజీ ఎంపీ రేణుకాచౌదరి, అంజన్ కుమార్ యాదవ్ తనయుడు అనిల్

న్యూ డిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీలను బుధవారం నాడు ప్రకటించింది. తెలంగాణతో పాటు కర్ణాటక, మధ్యప్రదేశ్ జాబితాను కూడా కాంగ్రెస్ హై కమాండ్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి మాజీ ఎంపీ రేణుకాచౌదరి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడు అనిల్ కుమార్ యాదవ్ పేర్లను ఖరారు చేసింది. అలాగే కర్ణాటక నుంచి అజయ్ మాకెన్, సయ్యద్ నాసీర్ హుస్సేన్, జీసీ చంద్రశేఖర్‌లను నియమించింది. మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్‌లకు చోటు కల్పించింది.అయితే తెలంగాణ నుంచి రెండు స్థానాలను కూడా రాష్ట్రానికి చెందిన నేతలకు అవకాశం ఇవ్వాలని కేంద్ర కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సభ్యుల విషయంలో అనూహ్యంగా అనిల్ కుమార్ యాదవ్ పేరు తెరపైకి వచ్చింది. యువతను ఆకట్టుకునే విషయంలో అనిల్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిసిన అనిల్ కుమార్ యాదవ్

తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా తనను ప్రకటించడంతో.. ఆ పార్టీ అధిష్ఠానానికి అనిల్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తన లాంటి యువకుడికి అధిష్ఠానం రాజ్యసభ అవకాశం ఇవ్వడం అనందంగా ఉందన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్‌లో పదవులు దక్కుతాయనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు. తనకు పదవి ఇవ్వడం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల కృషి అని తెలిపారు.వెంకట్‌కి ఎమ్మెల్సీ, తనకు రాజ్యసభ ఇవ్వడంతో కాంగ్రెస్ యువకులకు ఇస్తున్న ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాజ్యసభ అవకాశం ఇస్తారని తన జీవితంలో ఊహించలేదని చెప్పారు. కొత్త రక్తాన్ని రాజకీయాల్లోకి తేవడమే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యమని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

రాష్ట్రంలో ప్రతి ఐదుగురి బాలికలలో ఒకరు లైంగిక వేధింపులకు గురి

–సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి

సిద్దిపేట ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రంలో ప్రతి ఐదుగురి బాలికలలో ఒకరు, ప్రతి 20 మంది బాలురలో ఒకరు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మహిళల్లో 20% పురుషులలో 5–10% మంది తమ చిన్నతనంలో లైంగిక వేధింపులను ఎదుర్కొన్న వారే. వేధింపులను బాధితులలో 30% తమ బంధువుల చేతుల్లోనే వేధింపులను ఎదుర్కొంటున్నారు. బాధితులలో 60% తెలిసిన వారి చేతులలోనే దారుణాలకు గురవుతున్నారు. వారి కళ్ళకు... పొత్తిళ్లలోని పసిపాప మొదలుకొని 60 ఏళ్ల అమ్మమ్మ వరకు కామ వాంఛ తీర్చే వస్తువు లాగానే కనబడుతున్నారు. ఎవరు వారు? ఎక్కడ ఉంటారు... అని అమాయకముగా అడగవద్దు! కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రి, తండ్రి తర్వాత అంతటి బాధ్యత ఉన్న అన్న, మామయ్య, పక్కింటి అన్నయ్య, ఎదురింటి బాబాయి, స్కూల్లో టీచర్, ఆటో అంకుల్... ఇలా ఎవరైనా కావచ్చు. అమ్మాయి ఒంటరిగా కనిపిస్తే చాలు వావి వరసలు మరిచి మృగాలుగా మారిపోతున్నారు. మానవత్వాన్ని వదిలేసి చూపులతో, చేష్టలతో విపరీతంగా ప్రవర్తిస్తూ పైసాచికానందం పొందుతున్నారు. సంఘటన, ప్రాంతం, సందర్భము వేరు కావచ్చు... అన్నిచోట్ల ఇదే దుస్థితి. దీనికి అడ్డుకట్ట వేసే దారి లేదా...! ఉంది ఆ మార్పు ముందు మన ఇంటి నుంచే మొదలవ్వాలి అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

ఎక్కడ ఉంటారు...

ఈ తరహా నేరాలకు పాల్పడే వ్యక్తులు మీ ఇంట్లోనే ఉండొచ్చు.. .బస్సులలో, వీధిలో, స్కూల్లో, ఎక్కడైనా ఎదురు కావచ్చు. చాలావరకు వీరిని గుర్తించడం కష్టం. వీరిలో కొందరు స్వతహా గానే నేర స్వభావముతో పెరిగి పెద్దయి ఉండవచ్చు. ఇంకొందరు చూడ్డానికి మృదు స్వభావులుగా కనిపిస్తూ... మంచి అనే ముసుగేసుకుని బతికేస్తుంటారు. అందుకే అనుమానం వచ్చిన ఎవరినీ తేలిగ్గా తీసుకోవద్దు. పసిపిల్లలకు రక్షణగా ఉండే వారి పైనా ఓ కన్నేయండి.

ఎందుకు ఇలా మారతారు...!

వావివరసలు, వయసు తేడాలు వేటిని లెక్కచేయకుండా పశు వాంఛలు తీర్చుకునే తెంపరితనం, పెరగటానికి ఎన్నో కారణాలు ఉండవచ్చు. అతిగారాభం, చెడుసావాసాలు, విచ్చిన్న కుటుంబాలలో ప్రేమానుబంధాలు దూరం కావటం వంటివి కారణాలు కావచ్చు. అలానే ఆయా వ్యక్తుల మెదడు పనితీరులో అసమానతలు, వ్యక్తిత్వ లోపము వంటి వాటికి, అసంతృప్తికర వైవాహిక జీవితం, ఒంటరితనం, సామాజిక మాధ్యమాలలో విచ్చలవిడితనం, పోర్నోగ్రఫీ చూడటానికి అలవాటు పడటం వంటివన్నీ, తోడై విపరీత లైంగిక కోరికలకు కారణమవుతున్నాయని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

బాధితులెవరు..

చాలా అధ్యయనాల ప్రకారం ఆడా, మగా పిల్లలు ఇద్దరూ బాధితులేనట. మన చుట్టూ ఉన్న వారిలో చాలామంది ఏదో ఒక సందర్భంలో లైంగిక హింసకు గురైన వారేనని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కొంతమంది పిల్లలు తమపై వేధింపులు జరిగాయన్న విషయాన్ని గుర్తించలేరట. ఇక ఒంటరిగా ఉన్న మహిళలు, కష్టాలలో ఉన్న అమ్మాయిలు, బలహీన వ్యక్తిత్వము ఉన్న స్త్రీలను లక్ష్యంగా చేసుకొని ఆయా వ్యక్తులు దురాగతాలకు పాల్పడుతున్నారు అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

లైంగిక హింసకు గురైతే...!

ఒకవేళ ఎవరైనా లైంగిక దాడికి, హింసకు బాధితులు అయితే వారిని సకాలంలో గుర్తించి బయటకు తీసుకురావాలి. ఇందుకోసం పోలీసులు, వైద్యులు, మానసిక నిపుణుల సహాయం తీసుకోవాలి. లేదంటే వారు భవిష్యత్తులో తీవ్ర ఉద్వేగాల బారినపడతారు. కుంగుబాటుకి గురై ఆత్మహత్యకు ప్రయత్నిస్తారు. తమని తాము హింసించుకోవడం లేదా ఇతరులని హింసించడం చేస్తుంటారు. మహిళలను లేదా పురుషులను తీవ్రంగా ద్వేషించి ప్రమాదం ఉంది. ఇలా వేధింపులకు గురైన వారు... నలుగురిలోనూ కలువరని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

అమ్మాయిలు జాగ్రత్త!

ఆధునికత పేరుతో తీసుకునే చొరవ కొత్త సమస్యలను సృష్టించవచ్చు. స్నేహము, ప్రేమ ఏదైనా హద్దు మీరవద్దు. ఇతరులపై ఆధారపడటం, సానుభూతి కోరుకోవటం వల్ల మీరు బలహీనులుగా మారే ప్రమాదం ఉంది. దాన్ని దుర్బుద్ధి ఉన్న వ్యక్తులు అవకాశం గా మలుచుకుంటారు. అపరిచితులతో పరిచయాలు, సోషల్ మీడియా ద్వారా స్నేహం, ప్రేమ వంటి వాటిని నమ్మవద్దు. మీ వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవద్దు. ఇంట్లో అయినా ఒంటరిగా ఉండాల్సి వస్తే... తప్పనిసరిగా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోండి. రాత్రిపూట ఒంటరిగా ప్రయాణాలు, పార్టీలు వద్దు. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్ళవలసి వచ్చిన ఎవరో ఒకరి సహాయం తీసుకోండి. ర్యాగింగ్, టీజింగ్... ప్రేమ అంటూ ఎవరైనా వెంట పడుతున్న, మీతో తప్పుగా ప్రవర్తిస్తున్న, అసభ్యకరమైన సందేశాలు, మాటలు, చేష్టలతో విసిగిస్తున్న... ఏమాత్రము అలసత్వము ప్రదర్శించవద్దు. ఇది ఏదో ఒక రోజు ముప్పు కలిగించవచ్చు. మీపై అధికారులు, టీచర్లు లేదా కుటుంబ సభ్యులకు ఈ విషయం చెప్పి తగిన జాగ్రత్తలు తీసుకోండి అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

తల్లిదండ్రులు... ఇవి ముఖ్యం!

చాలామంది తమ పిల్లలకు రక్షణ కల్పించడం ఒక్కటే విధి అనుకుంటారు. వాళ్లు ఫోన్లలో ఏం చేస్తున్నారో, వాళ్ల స్నేహితులు ఎలాంటివారో గమనిస్తూ ఉండాలి. మానసికంగా ఏవైనా మార్పులు కనిపిస్తున్నప్పుడు చూసి చూడనట్లు వదిలేయవద్దు. కౌమారములో అడుగుపెట్టినప్పటి నుంచి వారిలో కొత్త మార్పులు, కోరికలు, పక్కదారి పట్టించొచ్చు. పరిస్థితిని గమనించుకొని మానసిక నిపుణులను కలవడం మంచిది. చిన్నప్పటి నుంచి పిల్లలకు నైతిక ప్రవర్తన, నియమాలు అలవాటు చేయాలి. లైంగిక విద్యపై అవగాహన కల్పించాలి. అలాగే ఆడపిల్లకు మాత్రమే హద్దులు చెప్పడం సరిపోదు. అబ్బాయిలు అమ్మాయిలతో ఎలా మెలగాలో, వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకు వారు ఎలా మారాలో చెప్పాలి. పిల్లలందరికీ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి చెప్పాల్సిందే. లేదంటే వ్యక్తిగత, శరీర భాగాలపై చేతులు వేయటం, బలవంతం చేయటం, లైంగిక చర్యకు ప్రేరేపించడం, ప్రేమ పేరుతో లొంగదీసుకోవాలనుకోవడం వంటివన్నీ చేయవచ్చు. ఇలా చెప్పడం వల్ల వాటిని ముందే పసిగట్టి తప్పించుకోగలుగుతారు. ఒంటరిగా పిల్లలను వదిలి వేయవద్దు. పిల్లల బాధ్యత ఎవరికి అప్పగించినా వారు ఎంత దగ్గర వారైనా సరే వారిపై ఒక కన్నేయాల్సిందే. అలానే ఎవరినైనా చూసి చిన్నారులు భయపడుతున్న చదువులో వెనుకబడినా దేనికైనా ఆందోళన చెందుతున్న... తీసి పడేయొద్దు. పొరపాటున మన పిల్లలే బాధితులు అయితే వారిని కొట్టడం, తిట్టడం సరికాదు. ముందు ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలి. ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా సరే మీతో పంచుకునే చనువు వారికి మీరు ఇవ్వాలి. పిల్లలకే కాదు... మహిళలందరికీ ఆత్మరక్షణ విద్యలు అవసరం. స్వీయ సంరక్షణ పద్ధతులు మిమ్మల్ని ఆపత్కాలంలో ఆదుకుంటాయని డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ పోర్టల్ ప్రారంభించినప్పటి నుండి ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్‌లో -1 లక్ష కోట్ల మొత్తం ఆర్డర్ విలువను నమోదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:రక్షణ మంత్రిత్వ శాఖ (ఎం ఓ డీ) ప్రభుత్వ ఇ–మార్కెట్‌ప్లేస్ (జీ ఈ ఎం) పోర్టల్ ద్వారా స్థూల వాణిజ్య విలువ (జీ ఎం వీ) అని కూడా పిలువబడే లావాదేవీల మొత్తం ఆర్డర్ విలువ పరంగా –1 లక్ష కోట్ల మార్కును అధిగమించడం ద్వారా అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఇందులో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు ? 45,800 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. గుడ్లు వంటి సాధారణ స్టోర్ వస్తువుల సేకరణ నుండి క్షిపణి వ్యవస్థలు మరియు క్లిష్టమైన రక్షణ కొనుగోళ్ల వరకు, 5.47 లక్షల కంటే ఎక్కువ ఆర్డర్‌లను అమలు చేయడంలో ఎం ఓ డీ కి జీ ఈ ఎం సహాయం చేసింది.

"రక్షణ రంగంలో ప్రభుత్వ వ్యయాన్ని సద్వినియోగం చేయడం పట్ల దాని దృఢ నిబద్ధతను ఉదహరిస్తూ, ఈ అద్భుతమైన సంఖ్యను దాటిన మొదటి కేంద్ర ప్రభుత్వ సంస్థ మంత్రిత్వ శాఖ. ఈ మైలురాయి సాధించడంలో రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క కృషి మరియు నిబద్ధతను నొక్కి చెబుతుంది.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు కీలకమైన స్వావలంబన భారతదేశం లో కీలకం గా నిలిచింది, "అని సీ ఈ ఓ, జీ ఈ ఎం, శ్రీ పీ . కే. సింగ్ అన్నారు.

జీ ఈ ఎం యొక్క ప్రధాన విలువకు అనుగుణంగా సామాజిక చేరికను పెంచడానికి ఎం ఓ డీ కొనుగోలుదారులనుంచి మైక్రో మరియు స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (ఎం ఎస్ ఈ లు) లకు మొత్తం ఆర్డర్‌లలో 50.7%, –60,593 కోట్లు అందించబడ్డాయి. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థను స్వయం విశ్వాసానికి దగ్గరగా చేస్తుంది.

జీ ఈ ఎం ప్రారంభమైనప్పటి నుండి, ఎం ఓ డీ ప్రారంభ స్వీకర్త. ఈశాన్య రాష్ట్రాలు, లేహ్–లడఖ్ మరియు వివిధ ద్వీప ప్రాంతాల వంటి సుదూర ప్రాంతాలతో సహా దేశవ్యాప్తంగా దాదాపు 19,800 ఎం ఓ డీ కొనుగోలుదారులు పోర్టల్‌పై ఉంచిన అపారమైన విశ్వాసం ఈ అద్భుతమైన విజయాన్ని సాధించడానికి వీలు కల్పించింది.

ఇంకా, జీ ఈ ఎం ప్లాట్‌ఫారమ్‌లో ప్రభుత్వ రక్షణ రంగ సంస్థల అనుబంధం సేకరణను సులభతరం చేయడమే కాకుండా విక్రయాలను కూడా సులభతరం చేసింది. ఇది సేకరణ కొనుగోళ్ల వ్యవస్థలో ఒక సమూనా మార్పును సూచిస్తుంది.

డిమాండ్ కేంద్రీకరణ మాడ్యూల్స్ వంటి కార్యక్రమాల ద్వారా, జీ ఈ ఎం ప్రభుత్వ లావాదేవీలలో ఖర్చు–సమర్థత మరియు సామర్థ్యాన్ని అందించడం కొనసాగిస్తోంది. వివిధ సంస్థలలో సారూప్య ఉత్పత్తుల కోసం అవసరాలను ఏకీకృతం చేయడం ద్వారా, రక్షణ మంత్రిత్వ శాఖ కొనుగోలుదారుల కోసం భారీ–పరిమాణం సేకరణ ప్రయోజనాలను జీ ఈ ఎం గరిష్టంగా పెంచుతోంది. ప్రభుత్వ సేకరణ పద్ధతుల్లో పరివర్తనాత్మక మార్పును తీసుకురావడానికి దాని నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

కోటి ఆసుపత్రి సూపర్డెంట్ అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలి

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సుల్తాన్ బజార్ కోటి ఆసుపత్రి సూపర్డెంట్ డా. రాజ్యలక్ష్మి చేస్తున్న అధికార దుర్వినియోగం ఆగడాలు సిబ్బంది వేధింపులపై సమగ్ర విచారణ జరిపించాలని గోల్నాక డివిజన్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జోహరుద్దీన్ డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ నిరాహార దీక్ష చేస్తూ నిమ్స్ లో అడ్మిట్ అయినప్పుడు డ్యూటీలో ఉన్న డాక్టర్ రాజలక్ష్మి కెసిఆర్ కు సపోర్ట్ చేస్తూ అతనిని దొంగ చాటుగా తన ఆబ్రాన్ కోర్టు జేబులో తీసుకొచ్చిన ఆహార పానీయాలు సిసి కెమెరాకు అడ్డువ నిలబడి సర్వే చేస్తూ కేసీఆర్ వారి కుటుంబ సభ్యులను మంచిగా చేసుకొని ఆ సమయంలో కేసీఆర్ తో దిగిన ఫోటో తన వద్ద పెట్టుకొని అదే ఫోటో ప్రగతిభవన్లో ఉన్నదని చెప్పి దానిని ఆసరాగా చూపి అవినీతికి పాల్పడుతూ సిబ్బందిని బెదిరిస్తూ నాన్న దుర్భచర్ల ఆడుతూ గత ప్రభుత్వ సపోర్టుతో అనేక రకాలుగా ఇష్టాను సారం అక్రమాలకు పల్పడుతున్నాటు ఆరోపించారు.ఆస్పత్రిలో అవినీతి తారస్థాయిలో పెరిగి పర్మినెంట్ ఉద్యోగులను అణచివేస్తూ ప్రైవేటు ఉద్యోగులతో లంచాలు తీసుకుంటున్నారని ఆసుపత్రి సూపర్డెంట్ ఒక నియంతగా ప్రవర్తిస్తుందని ప్రధానంగా లేబర్ రూమ్ ఆపరేషన్ థియేటర్ వద్ద డెలివరీ అయిన పేషెంట్ దగ్గర మగ పిల్లవాడు పుడితే 3000 ఆడపిల్ల పుడితే 2000 కాగా ఓపి రిజిస్ట్రేషన్ వద్ద ఒక చీటీ కొరకు 50 నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి రోగులు ఆస్పత్రి లోపలికి వెళ్లాలంటే సిగరెట్ గాడుతో నానా ఆవతలు పడుతున్నారని లోపలికి వెళ్లాలంటే 50 నుంచి వంద రూపాయలు సమర్పించాల్సిందే ఈ ఆస్పత్రిలో జరిగే ప్రతి సేవకు ఒక ధరలను ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి దీని కొరకు ప్రత్యేకంగా ఆ సూపర్డెంట్ ఇద్దరు సూపర్వైజర్లను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ సిబ్బందిని మధ్య మధ్యలో ఉద్యోగం నుంచి తీసివేస్తూ డ్యూటీలో చేర్చుకోవడానికి పది నుండి 20వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

గత ప్రభుత్వంలో ఈమె ఆడింది ఆట పాడింది పాట..

గతంలో జరిగిన ఫార్మసీ ఆక్రమణలపై విజిలెన్స్ వాళ్ళు ఎంక్వయిరీ జరిపిన ఇప్పటివరకు ఎవరి మీద చర్యలు తీసుకోలేదు, ఒక పురాతన ఆసుపత్రిని కూలగొట్టి దాని స్థానంలో కొత్త ఆసుపత్రిని నియమించారు. కొలగొట్టిన పాత సామాన్లు పాత ఫర్నిచర్సులు కంప్యూటర్స్ సిస్టములు తరలించినట్లు తెలిసింది.కావున నేను ఈ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాజ్యలక్ష్మి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై తక్షణమే దీనిపై ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని నిజ నిర్ధారణ కమిటీ వేయాలని డిమాండ్ చేసారు.

రక్షణ రంగంలో స్వయంసమృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:భారత నౌకాదళం ఉ తీర రక్షణ దళానికి 12.7 ఎం.ఎం. 'స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్' (ఎస్ఆర్‌సీజీ) అందించేందుకు కాన్పూర్‌లోని 'అడ్వాన్స్‌డ్ వెపన్ ఎక్విప్‌మెంట్ ఇండియా లిమిటెడ్'తో (ఏడబ్ల్యూఈఐఎల్) రక్షణ మంత్రిత్వ శాఖ ఈ రోజు ఒప్పందం కుదుర్చుకుంది. మొత్తం 463 'స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్'ను 85% పైగా దేశీయ పరిజ్ఞానంతో తయారు చేసి, సరఫరా చేయాలి. ఈ ఒప్పందం విలువ రూ.1752.13 కోట్లు.

ఎస్ఆర్‌సీజీలు అందితే భారత నౌకాదళం ఉ తీర రక్షణ దళం సామర్థ్యం పెరుగుతుంది. నౌకలకు ముప్పు కలిగించే చిన్నపాటి లక్ష్యాలను పగలైనా ఉ రాత్రయినా, ఎలాంటి వాతావరణంలోనైనా ఖచ్చితంగా ఛేదించడానికి వీలవుతుంది.

ఈ ఒప్పందం రక్షణ రంగంలో స్వయంసమృద్ధికి ప్రోత్సాహకరంగా మారుతుంది. 125 మంది భారతీయ విక్రేతలు, డీపీఎస్‌యూలు 5 సంవత్సరాలకు పైగా ఈ పనిలో నిమగ్నమవుతాయి.

బ్యారేజ్‌లు కూలుతుంటే డ్రామాలా.. కేసీఆర్‌పై రేణుకా చౌదరీ ఫైర్..

హైదరాబాద్, ఫిబ్రవరి 15:బ్యారేజ్ లు కూలుతుంటే డ్రామాలు చేస్తున్నారని కేసీఆర్ పై మండి పడ్డారు మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి.. రాష్ట్రంలో పదేళ్లు పరిపాలించి ఇప్పుడు కాళేశ్వరం విషయంలో మా పైన విరుచుకుపడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పూర్ లూనర్ అని విమర్శించారు.

ఖమ్మంలో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నిక కావడం అదృష్టవంతురాలిగా భావిస్తున్నానని తెలిపారు. సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపైన ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. నాకు వ్యక్తిగతంగా ఇచ్చిన గుర్తింపు కాదని, ఖమ్మంలో కాంగ్రెస్ జెండా నీ వదలకుండా పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఇచ్చిన గుర్తింపు అన్నారు. తమ అధినేత సోనియా గాంధీతో పాటు పెద్దలసభలో అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. పార్లమెంట్ లో ప్రస్తుతం చాలా ఇబ్బందికర వాతావరణం ఉందని? స్టాండర్డ్స్ మారిపోయాయని తెలిపారు. సభలో విపక్ష సభ్యులను, ఆడవాళ్ళను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇక ఆ పప్పులు సాగవన్నారు. ఖమ్మం లోక్ సభ కి ఎవ్వరినీ పోటీలో ఉంచిన గెలిపించుకుంటామన్నారు.

రైతులు ఉద్యమాలు చెయ్యవద్దా.. ప్రధాని రాజకీయాలు చెయ్యొచ్చు..దేశంలో ప్రజలకు అన్నం పెడుతున్న రైతులు ఉద్యమాలు చెయ్యవద్దా.. అని ప్రశ్నించారు. అంత పెద్దయెత్తున ప్రజల డబ్బు ఖర్చుపెట్టి బారికెడ్స్ ఏర్పాటు చేసి రైతు ఉద్యమాలను అణిచివేస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి బదులు ఒక మంత్రిని పంపి చర్చలు జరపవచ్చు కదా.. అని ప్రశ్నించారు. వీటన్నిటికి రైతులు, ప్రజలు రాబోయే కాలంలో బుద్ధిచెబుతారని తెలిపారు.

ఎర్ర రక్త కణాల సగటు జీవిత కాలము 112 రోజులు మాత్రమే

–రక్తం ఇవ్వకున్నా ఎర్ర రక్త కణాలు తగ్గిపోతాయి

– రక్తదానం చేయడమే మంచిది : డా. లిల్లీ మేరి

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎర్ర రక్త కణాల (ఖీఃఅ) సగటు జీవిత కాలము 110 మొదలు 112 రోజులు మాత్రమే అని, ఈ కాల వ్యవధి అనంతరం అవి శరీరంలో నశించిపోతాయి అని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లిల్లీ మేరి అన్నారు. బాలాజీ నగర్ లో మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా లిల్లీ మేరి మాట్లాడుతూ ఎర్ర రక్త కణాల స్థానములో కొత్తవి చేరతాయి అని. ఈ క్రమ విధానములో ప్రతి మానవునిలో ప్రాణం ఉన్నంత వరకు ఈ ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది. కాబట్టి మీరు రక్త దానము చేయకపోయినా ఎర్ర రక్త కణాలు నశించిపోతాయి, కాబట్టి రక్తదానం చేయడమే మంచిది అని, మన శరీరంలో సహజంగా నశించిపోయేలా చేయటం కంటే సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లిల్లీ మేరి అన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో కూడా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు

– బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); విద్యా,ఉద్యోగ,ఉపాధి ఆర్థిక,రాజకీయ,పారిశ్రామిక రంగాలలో పెట్టుబడిదారుల పెత్తనం ఎక్కువై బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరగడం లేదని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేష న్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. భూత్పూర్ మండల తాహ సిల్దార్ కార్యాలయం ఆవరణలో అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడ పత్రిక ఆవిష్కరిం చిన అనంతరం మీడియాతో కృష్ణ యాదవ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలఉ నికిని కాపాడు కోవ టానికి బీసీలను వాడుకుంటున్న నాయకులు పాలనలో భాగస్వామ్యం కల్పించ కుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పార్టీని కాపాడిన నాయకులకు కాకుండా ఎన్నికల సమయంలో వలస వచ్చిన నాయకులకు సీట్లు కేటాయించి కష్టపడ్డ వారిని అణిచివేస్తున్నారని మండిపడ్డారు.

2014-- 2019 పార్లమెంటు ఎన్నికలకు ముందు వలస వచ్చిన అగ్రకుల నాయకులకు సీట్లు కేటాయించి బిజెపి పార

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అంతం కావడం ఖాయం

- డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్ పార్టీ అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అంతం కావడం ఖాయమని ఆ పార్టీ మాజీ లీడర్, డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్ పార్టీ అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్ పేర్కొన్నారు. ఇప్పటికే చాలా మంది సీనియర్లు పార్టీని వీడడం ఆ పార్టీ దురదృష్టకరం అన్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కాంగ్రెస్ పార్టీని వీడడం పార్టీకి పెద్దదెబ్బ అని ఆజాద్ తెలిపారు.

భవిష్యత్‌లో మరికొంత మంది కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు తనకు సమాచారం ఉందన్నారు. ఇప్పుడు తాను ఆ పార్టీలో లేను కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల గురించి తాను మాట్లాడదలచుకోలేదని ఆజాద్ స్పష్టం చేశారు.అయితే అశోక్ చవాన్ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని తెలిపారు.

వారి తండ్రి కూడా కాంగ్రెస్ పార్టీ కోసం చాలా కష్టపడ్డారని గుర్తు చేశారు. తన లెజిస్లేటివ్ కేరీర్ మహారాష్ట్రతోనే ప్రారంభమైందన్నారు. అక్కడ్నుంచే తాను లోక్‌సభకు ఎన్నికయ్యానని గుర్తు చేశారు. రాజ్యసభకు కూడా మహారాష్ట్ర నుంచే వెళ్లాను అని తెలిపారు.

ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది మహారాష్ట్ర మాత్రమే. యూపీ, బెంగాల్ వంటి రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేశాయన్నారు. మొత్తానికి రాబోయే రోజుల్లో ఈ పార్టీ అంతం కాబోతుందని, అది దురదృష్టకరమని గులాం నబీ ఆజాద్ పేర్కొన్నారు.

డా.అర్వింద్ పనగరియా అధ్యక్షతన న్యూఢిల్లీలో తన తొలి సమావేశాన్ని నిర్వహించిన 16వ ఆర్థిక సంఘం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:16వ ఆర్థిక సంఘం (చీఎఎ-ఈఅ) డా. అర్వింద్ పనగరియా అధ్యక్షతన న్యూఢిల్లీ, జన్‌పథ్‌లోని జవహర్ వ్యాపార భవన్‌లో తన తొలి సమావేశాన్ని నిర్వహించింది. చైర్మన్‌కు, సభ్యులకు 16వ ఆర్థిక సంఘం కార్యదర్శి శ్రీ రితిష్ రంజనమ్ పాండే చైర్మన్, ఆర్థిక సంఘం ఇతర అధికారులు ఆహ్వానం పలికారు.

భారత రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ 31 డిసెంబర్, 2023న నోటిఫై చేసిన నోటిఫికేషన్ ఎస్. ఒ. 5533 (ఇ) ఉల్లేఖన నిబంధనలను 16వ ఆర్థిక సంఘం చర్చించింది.

నిపుణులు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు సహా వివిధ భాగస్వాములతో విస్తృతమైన సంప్రదింపులు, చర్చలు నిర్వహించవలసిన అవసరాన్ని 16వ ఆర్థిక సంఘం గుర్తించి, అంగీకరించింది.

ఆర్థిక సమాఖ్య సంబంధాల ప్రాంతంలో పని చేస్తున్న ఇతర సంస్థలు సహా అగ్ర పరిశోధనా సంస్థలు, ప్రముఖ థింక్ ట్యాంక్‌లతో పాటు నైపుణ్యాలను కూడా వివరణాత్మక విశ్లేషణ పని తాము నిర్వహించేందుకు అవసరమని 16వ ఆర్థిక సంఘం గుర్తించింది.

న్యూఢిల్లీలోని జన్‌పథ్‌లో గల జవహర్ వ్యాపార్ భవన్‌లో తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని 16వ ఆర్థిక సంఘం ఆమోదించింది.

ఏప్రిల్ 1, 2026 నుంచి ప్రారంభమయ్యే ఐదు సంవత్సరాల కాలాన్ని ఆవరిస్తూ 31 అక్టోబర్ 2025నాటికి 16వ ఆర్థిక సంఘం అందుబాటులో ఉంచనుంది.

మాతా వైష్ణో దేవి మందిరంతో ప్రధాని మోదీకి ప్రత్యేక అనుబంధం ఉంది: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు అయోధ్యలో ప్రత్యేకంగా కత్రా-వైష్ణోదేవి ప్రత్యేక రైలులో ఈ రోజు ఉదయం ఈ పవిత్ర నగరానికి కొత్తగా నిర్మించిన శ్రీరామ జన్మభూమి మందిరానికి పూజలు చేయడానికి వచ్చిన భక్తులను స్వాగతించారు.

కత్రా నుండి యాత్రికుల మొదటి ప్రత్యేక రైలు ఈ ఉదయం అయోధ్యకు చేరుకుంది. జమ్మూతో పాటు ఉధంపూర్ మరియు రియాసి నుండి భక్తులను భారీగా తీసుకువెళ్లింది. ఈ పవిత్ర ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు ఉత్తర రైల్వేలు నిర్వహిస్తున్న కత్రా స్టేషన్ నుండి బయలుదేరే ప్రత్యేక 'ఆస్తా' రైళ్లలో ఇది మొదటిది.

22 జనవరి 2024న రామమందిరాన్ని ప్రారంభించిన తర్వాత అయోధ్యకు తీర్థయాత్రను సులభతరం చేయడానికి, దేశవ్యాప్తంగా 66 స్థానాలను కలుపుతూ, 22 కోచ్‌లతో కూడిన "ఆస్తా స్పెషల్స్" రైళ్లను భారతీయ రైల్వే ప్రకటించింది.

ఉధంపూర్, రియాసి మరియు జమ్మూ జిల్లాలకు చెందిన భక్తులు శ్రీ రామ జన్మభూమి మందిర్‌లో ప్రార్థనలు చేయడానికి యాత్రికులతో పాటు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కూడా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

"ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రామ్ లల్లా వల్ల పవిత్ర నగరాలైన కత్రా-వైష్ణోదేవి మరియు అయోధ్యలను కలపడం సాధ్యమైంది" అని కేంద్ర సహాయ మంత్రి సైన్స్ ఉ టెక్నాలజీ; ఎం ఓ ఎస్, పీ ఎం ఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపనపై యావత్ ప్రపంచం ప్రశంసలు కురిపిస్తుంటే, మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రంతో ప్రధాని మోదీకి ప్రత్యేక అనుబంధం ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు.

2014 సార్వత్రిక ఎన్నికలకు ప్రధానమంత్రి అభ్యర్థిగా పేర్కొనబడిన వెంటనే, శ్రీ నరేంద్ర మోదీ మాతా వైష్ణో దేవి ఆలయంలో పూజలు చేసిన తర్వాత తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారని డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు.

మళ్లీ, 2014 మేలో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, కత్రా-వైష్ణో దేవి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం ఆయన హాజరైన మొదటి ప్రధాన కార్యక్రమాల్లో ఒకటి.

పీ ఎం మోడీ ఆదేశాల మేరకు కత్రా రైల్వే స్టేషన్ సూర్యరశ్మి ఎక్కువగా ఉన్నందున సోలార్-పవర్‌గా మార్చబడిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు, దేశంలోని అనేక ఇతర రైల్వే స్టేషన్‌లు కూడా ఇదే ఉదాహరణను అనుసరించాయని అన్నారు.

లోక్‌సభలో ఉధంపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ హయాంలో, కత్రా వైష్ణోదేవికి న్యూఢిల్లీ నుండి ఎక్స్‌ప్రెస్ రోడ్డు కారిడార్ వచ్చింది, ఒక వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బదులుగా రెండు మరియు కత్రాను పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మికం, వారసత్వ స్థలాలు పథకం (తీర్థయాత్ర)లో చేర్చారు.

భక్తులకు అయోధ్యలో మొక్కులు చెల్లించుకుని అయోధ్యలోని రామ్ లల్లా ఆలయం వరకు మాతా వైష్ణో దేవి ఆశీర్వాదాన్ని కూడా తీసుకువెళతారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నాయి?

-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. శాసన మండలిలో గురువారం తెలంగాణ అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయ తోరణంలో ఏం రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూమి, నీటిని తల్లితో పోలుస్తాం.. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారని తెలిపారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ఓ సామాజికవర్గ దొరసాని గుర్తుకు వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పడం సమంజసం కాదన్నారు. మంత్రి శ్రీధర్ సమాధానమిస్తూ కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. కాకతీయులు, మొగల్ సామ్రాజ్యంలో మంచి, చెడు రెండు జరిగాయని.. చెడు మరోసారి జరుగకుండా చూస్తామన్నారు. ప్రభుత్వమే విగ్రహం తయారు చేయదని.. అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .సింగిల్‌గా నిర్ణయం తీసుకోమన్నారు. విగ్రహం, చిహ్నం తయారీలో బీఆర్ఎస్ నేతల సలహాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. కాకతీయ రాజులు తెలంగాణ సమాజానికి ఎంతో మంచి పనులు చేశారు. నిజాం రాజులు హైదరాబాద్ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని దేశపతి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలపై గౌరవం ఉందని దేశపతి అన్నారు. జాతీయ నాయకుల పేర్లు అనేక వాటికీ పెట్టుకున్నామని.. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్‌కి పెట్టుకున్నామని.. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం పెట్టడం సరికాదన్నారు.

ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం..

-బ్లాక్ మనీ సమస్యను పరిష్కరించేందుకు పోల్ బాండ్స్ స్కీమ్ ఒక్కటే పరిష్కారం కాదు

-బాండ్ల వివరాలివ్వాలని ఎస్‌బీఐకి సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎలక్టోరల్ బాండ్ల పై ఇవాళ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఆ తీర్పును ఇచ్చింది. కేంద్ర సర్కారు ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌కు చట్టబద్ధత ఉంటుందా లేదా అన్న పిటిషన్లపై కోర్టు తీర్పును వెలువరించింది. బ్లాక్ మనీ సమస్యను పరిష్కరించేందుకు పోల్ బాండ్స్ స్కీమ్ ఒక్కటే పరిష్కారం కాదు అని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయి, జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలు ఆ ధర్మాసనంలో ఉన్నారు.ఎన్నికల బాండ్లపై ఏకగ్రీవ తీర్పు ఇవ్వనున్నట్లు సీజేఐ వెల్లడించారు. ధర్మాసనంలోని సభ్యుల మధ్య రెండు అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తాను కూడా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సీజేఐ తెలిపారు. సరైన ఓటింగ్ ప్రక్రియను తెలుసుకునేందుకు రాజకీయ నిధుల గురించి సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సీజేఐ అన్నారు. ఆర్టికల్ 19(ఏ)(ఏ) ప్రకారం సమాచార హక్కును ఉల్లంఘించినట్లు అవుతుంది.ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ రాజ్యాంగ వ్యతిరేకమని సీజేఐ చంద్రచూడ్ తెలిపారు. ఆర్టీఏ, ఐటీ చట్టంలో 29(1)సెక్షన్ సవరణ రాజ్యాంగ వ్యతిరేకం అవుతుందన్నారు. ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసే బ్యాంకులు తక్షణమే బాండ్లను నిలిపివేయాలని కోర్టు తన తీర్పులో తెలిపింది. నిధులు అందుకున్న రాజకీయ పార్టీలు వివరాలను ఎస్‌బీఐ బ్యాంకు వెల్లడించాలని కోర్టు కోరింది. మార్చి 6వ తేదీలోగా ఎన్నికల సంఘానికి ఆ వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి బాండ్‌కు చెందిన వివరాలను ఎస్బీఐ వెల్లడించాలి.మార్చి 13వ తేదీ వరకు తమ అధికారిక వెబ్‌సైట్ ఎన్నికల సంఘం ఆ సమాచారాన్ని పోస్టు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఎన్నికల బాండ్లను రాజకీయ పార్టీలు ఖాతాలో జమా చేయకుంటే, వాటిని రిటర్న్ చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

భారీగా ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్న వైసీపీ నేతలు

- "నిజం గెలవాలి" యాత్రలో నారా భువనేశ్వరి

శ్రీ సత్యసాయి జిల్లా ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైసీపీ నేతలు భారీగా ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. గురువారం నాడు "నిజం గెలవాలి" యాత్ర సత్యసాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మడకశిర సెంటర్‌లో సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలతో ముచ్చటించారు. మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, దిన్నెహట్టి గ్రామంలో పార్టీ కార్యకర్త జి. ముత్తప్ప కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ముత్తప్ప కుటుంబసభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ...వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓట్ల జాబితాలో అవకతవకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. టీడీపీ కార్యకర్తలు, అభిమానుల ఓట్లను వైసీపీ నేతలు తొలగిస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో ఓటే మన ఆయుధమని చెప్పారు. ఈ ఐదేళ్లలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని.. కనీసం మౌలిక వసతులు కూడా అందడం లేదని అన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాలని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించాలని నారా భువనేశ్వరి అన్నారు.

గాలి మాటలు కాదు .. నిజమేంటో నిరూపించు - బండికి వినోద్ సవాల్

కరీంనగర్, ఫిబ్రవరి 15:మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఎల్అండ్ టీ సంస్థను కరీంనగర్ మాజీ ఎంపీ బెదిరించడంతో అతడి బంధువులకు సబ్ కాంట్రాక్టు ఇచ్చారని, సబ్ కాంట్రాక్టర్లను అరెస్టు చేయాలని ఎంపీ బండి సంజయ్ గాలిమాటలు మాట్లాడుతున్నారనిగిసొంటి సోయిలేని మాటలు మానుకుని అసలు నిజాలేంటో నిరూపించాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్అండ్ టీ సంస్థ మేడిగడ్డ సబ్ కాంట్రాక్టు ఎవరికి ఇచ్చిందో తెలిస్తే పేరు బయట పెట్టాలని, అసలు మాజీ ఎంపీ ఎవరో, అతడి బంధువులు ఎవరో చెప్పాలని, బండి సంజయ్ ఎవరిని అన్నారో చెప్పాలని అన్నారు.

తాను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్నానని, అంతకు ముందు పొన్నం ప్రభాకర్, కేసీఆర్, చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఎల్.రమణ ఎంపీలుగా ఉన్నారని ఇందులో ఎవరి బంధువులకు మేడిగడ్డ బ్యారేజీ సబ్ కాంట్రాక్టు ఇచ్చారో బండి సంజయ్ సమాధానం చెప్పాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఎల్అండ్ టీ సంస్థ సబ్ కాంట్రాక్టు ఇచ్చిందా లేదా అనే విషయాన్ని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అడిగి బయట పెట్టాలని బండి సంజయ్‌ని కోరారు. ఎంపీగా గెలిచి ఐదేళ్లు గడిచినా బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు రాలేదని, ఇప్పుడు ఎన్నికలు రాగానే మళ్లీ ప్రజలు గుర్తుకు వచ్చారని, ఐదేళ్లలో ఐదు కొత్త నిధులు తేలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్నారని వినోద్ కుమార్ ప్రశ్నించారు.

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన విషయంలో జ్యుడిషియల్ విచారణ జరిపితే అభ్యంతరం లేదని, బీఆర్ఎస్ పార్టీ గతంలోనే చెప్పిందని విచారణతో పాటు ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో చెప్పాలని, ప్రస్తుత యాసంగి సీజన్ లో సాగు నీటి కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే వెంటనే మేడిగడ్డ నుంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినోద్ కుమార్ కోరారు.

ఐఐటీ గౌహతిలో "5జీ యూజ్ కేస్ ల్యాబ్స్: అవేర్‌నెస్ అండ్ ప్రీ-కమిషనింగ్ రెడీనెస్" పై వర్క్‌షాప్ నిర్వహించిన ఎన్‌టిఐపిఆర్ఐటి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:"5జీ యూజ్ కేస్ ల్యాబ్స్: అవేర్‌నెస్ అండ్ ప్రీ-కమిషనింగ్ రెడీనెస్'' అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను 12.02.2024న ఐఐటీ గౌహతిలో భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగం కార్యదర్శి (టెలికాం) డాక్టర్ నీరజ్ మిట్టల్ ప్రారంభించారు. నేషనల్ టెలికమ్యూనికేషన్స్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాలసీ రీసెర్చ్, ఇన్నోవేషన్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌టిఐపిఆర్ఐటి), డాట్ ఘజియాబాద్ ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. తూర్పు ప్రాంతంలోని 30 సంస్థల నుండి 100 మందికి పైగా ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. వర్క్‌షాప్ 5జీ టెక్నాలజీ వినియోగ కేసులలో అవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది.

ఐఐటీ గౌహతితో సహా 30 సంస్థలపై ఈస్ట్ జోన్ ప్రత్యేకంగా దృష్టి సారించి డాట్ నిధుల ద్వారా భారతదేశం అంతటా వంద 5జీ యూజ్ కేస్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయబడుతున్నాయి. స్టాండర్డ్స్-ఆర్ఉడి-ఇన్నోవేషన్(ఎస్ఆర్ఐ) విభాగం, డాట్-హెచ్‌క్యూ అధ్యాపకులు, విద్యార్థులు ఉ స్టార్టప్ కమ్యూనిటీల ద్వారా సకాలంలో ఇన్‌స్టాలేషన్ మరియు సమర్థవంతమైన వినియోగం కోసం 5జీ ల్యాబ్‌లకు సంబంధించిన విధానం, అమలు ఉ సామర్థ్య నిర్మాణ అంశాలకు నాయకత్వం వహిస్తోంది. గతేడాది అక్టోబరులో జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ సందర్భంగా దేశవ్యాప్తంగా 100 5జీ ల్యాబ్‌ల ఏర్పాటును ప్రధాన మంత్రి ప్రారంభించారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ-జాగృతి పోర్టల్ పై ఒక రోజు సామర్థ్య నిర్మాణ వర్క్ షాప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:తక్కువ ఖర్చుతో వేగంగా వినియోగదారుల ఫిర్యాదులను సులభంగా పరిష్కరించేందుకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కాన్ ఫోనెట్ సాఫ్ట్ వేర్ ను 'ఈ-జాగృతి' పోర్టల్ గా ఆధునీకరించింది. కీ 'ఈ-జాగృతి' విశేషాలను తెలియజేసేందుకు ఈ రోజు సామర్థ్య నిర్మాణ వర్క్ షాప్ ను కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్వహించింది.

కాన్ఫో నెట్ సాఫ్ట్ వేర్ ను ఆధునీకరించి అభివృద్ధి చేసిన "ఈ-జాగృతి" పోర్టల్ ను కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, జౌళి, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ 2023 డిసెంబర్ 24న ప్రారంభించారు. మూడు అంచెల విధానం లో పనిచేస్తున్న వినియోగదారుల కమిషన్ల ఆన్ లైన్ వినియోగదారుల కోర్టు కేసుల పర్యవేక్షణ, నిర్వహణ కోసం గత 15 సంవత్సరాలుగా కాన్ఫో నెట్ సాఫ్ట్ వేర్ వినియోగిస్తున్నారు. అయితే,, సాంకేతిక పరిజ్ఞాన రంగం సాధించిన పురోగతి, మారుతున్న వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మెరుగైన సేవలందించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యవస్థను నవీకరించాల్సిన అవసరం ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తించి ఈ-జాగృతి పోర్టల్ ను అభివృద్ధి చేసింది.

ఈ-జాగృతి పోర్టల్ పై నిర్వహించిన సదస్సులో పాల్గొన్న వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ రోహిత్ కుమార్ సింగ్ ఈ-జాగృతిలో కృత్రిమ మేధస్సు ను ఉపయోగిస్తామని వెల్లడించారు. కృత్రిమ మేధస్సు వినియోగం వల్ల వినియోగదారుల కమిషన్లలో పెండింగ్ లో ఉన్న వినియోగదారుల కేసుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఈ-జాగృతి ని ఉపయోగించి పెండింగ్ సమస్యను తగ్గించడానికి సంబంధిత వర్గాలు కృషి చేయాలని కోరారు. దేశంలోని అనేక వినియోగదారుల కమిషన్లలో నెలవారీ కేసులు 100% పరిష్కార రేటును కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. కేసులను పూర్తిగా పరిష్కరించిన కమిషన్ల అధ్యక్షులు, రిజిస్ట్రార్లను అభినందించారు. ఈ-జాగృతి పోర్టల్ వల్ల అన్ని స్థాయిలలో వినియోగదారుల వివాదాలను తక్కువ ఖర్చుతో వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి అవకాశం కలుగుతుంది. . ఆన్లైన్ కేస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓసీఎంఎస్), ఈ-దాఖిల్, ఎన్సీడీ ఆర్సీ కేస్ మానిటరింగ్ సిస్టమ్, కాన్ఫో నెట్ వెబ్ సైట్ , మీడియేషన్ అప్లికేషన్ వంటి అన్ని సౌకర్యాలు ఏకగవాక్ష విధానంలో ఈ-జాగృతి పోర్టల్ అందిస్తుంది. కేసుల నమోదు, ఆన్ లైన్ లో ఫీజు చెల్లింపు, అన్ని కమిషన్లలో విచారణలో ఉన్న కేసులను సమీక్షించడానికి ఈ-జాగృతి పోర్టల్ లో కేస్ మానిటరింగ్ మాడ్యూల్ సౌకర్యాన్ని కల్పించారు. మెటాడేటా, కీ వర్డ్ రూపొందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఉపయోగిస్తారు. పెండింగ్ లో ఉన్న వినియోగదారుల ఫిర్యాదులు / కేసులు / తీర్పు లపై స్మార్ట్ సెర్చ్ సదుపాయం కల్పించారు. తీర్పులు, కేసు చరిత్ర , ఇతర వివరాలను ఏఐ / ఎంఎల్ టెక్నాలజీ వాయిస్-టు-టెక్స్ట్ గా మార్పిడి చేస్తుంది. వినియోగదారుల ఫిర్యాదులను సులభంగా, తక్కువ సమయంలో తగ్గించడానికి ఈ-జాగృతి పోర్టల్ బహుళ విచారణలు , భౌతిక కోర్టు హాజరుల కోసం వర్చువల్ కోర్టు సౌకర్యాన్ని ఏకీకృతం చేస్తుంది. దీనివల్ల కేసుల విషయంలో అన్ని వినియోగదారుల కమిషన్లు సమర్థవంతమైన, వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుంది. ఈ వర్క్ షాప్ లో వినియోగ దారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి, అదనపు కార్యదర్శి భరత్ ఖేరాతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఎన్సీడీ ఆర్సీ, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ల రిజిస్ట్రార్లు, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీ

చిరుధాన్యాల ఆధారిత విలువ జోడించిన ఉత్పత్తులను మార్కెటింగ్ & ఎగుమతి చేయడంలో దాదాపు 500 స్టార్టప్‌లకు సౌలభ్యతను, సౌకర్యాన్ని అందిస్తున్న ఎపిఇడిఎ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:దాదాపు 500 స్టార్టప్‌లకు చిరుధాన్యాల ఆధారిత విలువ జోడించిన ఉత్పత్తులను మార్కెటింగ్ఉ ఎగుమతి చేయడంలో అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రోడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ- వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి ప్రాధికరణ సంస్థ) సౌకర్యాలు, సౌలభ్యాన్ని కల్పిస్తోంది. ఎగుమతిదారుగా రూపాంతరం చెందిన సంగ్రూర్‌కు చెందిన ఒక రైతు, శ్రీ దిల్ ప్రీత్ సింగ్ కు చెందిన సుమారు 45, 803 యుఎస్ డాలర్ల విలువైన మొదటి ఎగమతి సరుకు 14.3 మెట్రిక్ టన్నుల చిరుధాన్యాలు, దాని ఉత్పత్తులను పంపడానికి ఎపిఇడిఎ చైర్మన్ శ్రీ అభిషేక్ దేవ్ జెండా ఊపి తరలింపుకు అనుమతించారు.

ఈ ఎగుమతి సరుకులో కోడో చిరుధాన్యాల నుంచి ఉత్పన్నం చేసిన వండటానికి సిద్ధంగా ఉన్న (రెడీ టు కుక్) చిరుధాన్యాలు, ఫాక్స్‌టెయిల్ చిరుధాన్యాలు, చిన్న చిరుధాన్యాలు, బ్రౌన్‌టాప్ రకం చిరుధాన్యాలు, బార్న్‌యార్డ్ రకం చిరుధాన్యాలు ఉన్నాయి. అదనంగా, రాగి, జొవార్, బాజ్రా, ఫాక్స్‌టెయిల్ కోడో, బార్న్‌యార్డ్, బ్రౌన్ టాప్, చిన్న, ప్రోసో రకం చిరుధాన్యాల పిండివంటివన్నీ కూడా ఈ ప్రత్యేక ఎగుమతి కృషిలో భాగంగా ఉన్నాయి.

వీటిని సిడ్నీలో దిగుమతి చేసుకోనున్న దిగుమతిదారు శ్రీ జస్వీర్ సింగ్ కూడా దృశ్యమాధ్యమం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సహకారాన్ని సులభతరం చేయడంలో వారు అందించిన విస్తృతమైన తోడ్పాటుకు ఎపిఇడి ఎకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మరిన్ని వ్యాపార అవకాశాలను విస్తరించడం పట్ల సానుకూల భావంతో ఉండటమే కాక, భవిష్యత్తులో కూడా ఇటువంటి సరుకును మరింతగా దిగుమతి చేసుకుంటానని హామీ ఇచ్చారు. కొనుగోలుదారుకు అవసరమైన పూర్తి విలువ లంకె నియంత్రణను రైతు మొదటి నుంచి చివరి వరకు నియంత్రణను కలిగి ఉంటాడు. అత

మంత్రి బొత్స పెన్నుల్లోని ఇంకంతా అవినీతి సంతకాలకే సరిపోతుంది

- తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్

విజయనగరం ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మంత్రి బొత్స సత్యనారాయణ పెన్నుల్లోని ఇంకంతా అవినీతి సంతకాలకే సరిపోతుందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ఆరోపించారు.

గురువారం నాడు చీపురపల్లిలో శంఖారావం సభ నిర్వపి ాంచారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై లోకేష్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఓ 420... ఆయన సలహాదా రులు 840 అని ఎద్దేవా చేశారు. అధికారం ఉందని ఏక పక్షంగా వ్యవ హరించిన వైసీపీ నేతలు, అధికారుల పేర్లను రెడ్ బుక్ లోకి చేర్చుతానని వార్నింగ్ ఇచ్చారు. జగనే అసమర్థు డంటే ఆయన మంత్రివర్గమంతా చెత్తగాళ్లేనని ఆరోపించారు.

పేదవాళ్లంతా పైసా కూడా చెల్లించనవసరం లేకుండా టీడీపీ అధికారంలోకి రాగానే అందరికీ పక్కా గృహాలు కట్టిస్తామని తెలిపారు. జగన్ పేటీఎం కూలీలకు ఐదు రూపాయలిచ్చి ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పెళ్లిపై, పుట్టుకపై నీతి లేకుండా విమర్శిస్తున్నారని ధ్వజమె త్తారు. టీడీపీ సూపర్ 6 పథకా ల ద్వారా అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి బొత్స కుటుంబమంతా విజ యనగరం జిల్లాకు క్యాన్సర్ గడ్డలా తయారైందని మండిపడ్డారు. ఉత్తరా ంధ్రా గురించి ఏనాడైనా పార్లమె ంట్‌లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ గొంతు విప్పారా అని ప్రశ్నించారు. బొత్స అనే క్యాన్సర్ గడ్డకు ఓటనే రేడియేషన్ అవసరమని అన్నారు. నాయకులు పార్టీ మారినా కార్యకర్తలు టీడీపీలోనే కొనసాగుతారని నారా లోకేష్ పేర్కొన్నారు.

ఫాస్టాగ్ కెవైసి అప్‌డేట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సైబర్ నేరగాళ్లు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఫాస్టాగ్ ఐజఅ అప్‌డేట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. పలుపురు వినియోగదారులకు ఫాస్టాగ్ అప్‌డేట్ పేరుతో నకిలీ యాప్ లింక్ మేసేజ్ పంపుతున్నారు. ఆ తర్వాత వారి నుంచి ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు తెలుసుకుని డబ్బులు లాగేస్తున్నారు. ఇటీవల కాలంలో ఇలా చాలా మంది యూజర్లను మోసం చేసిన ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో మీరు చాలా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఏ మాత్రం ఏమారుపాటున ఉన్నా కూడా భారీ నష్టం పొందే అవకాశం ఉందని అంటున్నారు. ఇలాంటి ఘటనే ఢిల్లీలోని గీతా కాలనీలో చోటుచేసుకుంది. ఓ వినియోగదారునికి ఫాస్టాగ్ డియాక ్టివేట్ చేయబడిందని.. దానిని తిరిగి అప్‌డేట్ చేయాలని మేసేజ్ వచ్చింది. ఇందుకోసం అతను కంపెనీని కూడా సంప్రదించాడు. కానీ కస్టమర్ కేర్ నంబర్ ఉనీనీణశ్రీవ నుంచి తీసుకున ్నాడు. అక్కడ అసలు నంబరుకు బదులు మోసగాళ్ల నంబర్‌కు ఫోన్ చేసి బాధితుడు బుక్కయ్యాడు. ఆ క్రమంలో ఫాస్టాగ్‌ని అప్‌డేట్ చేయడానికి యాప్‌ను ఇన్‌స్టాల్ చేయమని వినియోగదారునికి మోసగాడు చెప్పాడు. యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత, వినియోగదారు కొంత సమాచారాన్ని నమోదు చేయమని అడిగారు. అందులో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు వివరాలు ఎంటర్ చేసిన తర్వాత వినియోగదారు ఖాతా నుంచి రూ. 10,000 మాయమైంది. దీంతో మోసాపోయానని తెలుసుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

కేంద్రానికి జగన్ బానిస కాబట్టి..అతని జోలికి ప్రధాని పోవడం లేదు

-కోడికత్తి పేరుతో జగన్ నాటకాలు అడారు

-భారత దేశ చరిత్రలో బెయిల్‌పై సుధీర్ఘకాలంగా బయట ఉన్న వ్యక్తి జగన్

-కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేశావా.. చెప్రాసీ నౌకరీ చేశావా..?

-సీపీఐ నేత నారాయణ విమర్శలు

అమరావతి ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీ ముఖ్యమంత్రి జగన్, మాజీ సీఎం కేసీఆర్‌పై సీపీఐ నేత నారాయణ విమర్శలు చేశారు. నరేంద్రమోదీ ప్రభుత్వం పార్లమెంట్ పునాదులను తవ్వే ప్రమాదముందని ఒకవైపు దేవుళ్ళను పూజిస్తూ.. మరోవైపు రైతులను హింసిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ానికి జగన్ బానిస కాబట్టి.. అతని జోలికి ప్రధాని పోలేదన్నారు. కోడికత్తి పేరుతో జగన్ నాటకాలు అడారని, భారత దేశ చరిత్రలో బెయిల్‌పై సుధీర్ఘకాలంగా బయట ఉన్న వ్యక్తి జగన్ అని అన్నారు. 17ఏ కేసు పెండింగ్‌లో ఉంది కాబట్టి చంద్రబ ాబు నాయుడు కేంద్రానికి దాసోహం అంటున్నారని. జగన్, చంద్రబాబు తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని నారాయణ విమర్శించారు. కేసీఆర్ అహంభావం, అవినీతి వల్లే.. ఉద్యమ పార్టీకి కూడా ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపో యాయా అని అనడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమం త్రిగా చేశావా.. చెప్రాసీ నౌకరీ చేశా వు? అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు వెళ్ళడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ బాగా తెలివైనదని.. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై సీబీఐకి అప్పగించాలని కోరుతోందని, సీబీఐకి కేసు అప్పగిస్తే.. మ్యానేజ్ చెయ్యాలి అనుకుంటోందని, బీజేపీ కేసీఆర్‌ను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. వేల కోట్ల అవినీతికి కేసీఆర్ బాధ్యుడని అన్నారు. ముఖ్యమంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చేస్తామని హరీష్ రావు అనడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ నేతలు తలకాయ లేకుండా మాట్లాడుతున్నారని, రెండు నెలలు కాకముందే ప్రభుత్వంపై విమ ర్శలు చేయడం బీఆర్ఎస్ పతనానికి పరాకాష్ట అని సీపీఐ నేత నారాయణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

యుఎఇ లో జరిగిన భారతీయ సముదాయం సంబంధిత కార్యక్రమం "అహ్‌లన్ మోదీ" లో ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గౌరవార్థం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) లోని భారతీయ సముదాయం ఏర్పాటు చేసినటువంటి "అహ్‌లన్ మోదీ" కార్యక్రమం లో ఆయన పాలుపంచుకొని, సభ ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో 7 ఎమిరేట్స్ నుండి భారతీయ ప్రవాసుల తో పాటు అన్ని సముదాయాల కు చెందిన భారతీయులు పాల్గొన్నారు. సభ కు హాజరు అయిన వారిలో ఎమిరేట్స్ పౌరులు కూడా ఉ న్నారు.

అబూ ధాబీ లో జాయద్ స్పోర్ట్స్ స్టేడియమ్ లోకి ప్రధాన మంత్రి ప్రవేశించడం తోనే 40,000 సంఖ్య లో ఉన్న శ్రోతలు ఆయన కు స్నేహపూర్ణ ఆహ్వానాన్ని పలికారు. ప్రధాన మంత్రి తన ప్రసంగం లో భారతదేశాని కి మరియు యుఎఇ కి మధ్య ద్వైపాక్షిక సంబంధాల ను మరింత గా బలపరచడం కోసం భారతీయ ప్రవాసులు అందిస్తున్నటువంటి తోడ్పాటు కు సంబంధించి న తన అభిప్రాయాల ను వెల్లడించారు. భారతీయ సముదాయం పట్ల చూపుతున్న అనుగ్రహం మరియు సంరక్షణ లకు గాను యుఎఇ పాలకుల కు మరియు యుఎఇ ప్రభుత్వాని కి ధన్యవాదాల ను ఆయన వ్యక్తం చేశారు. మరీ ముఖ్యం గా, కఠినమైనటువంటి కోవిడ్ కాలం లో తీసుకొన్న ప్రత్యేక సంరక్షణ ను గురించి ఆయన ప్రస్తావించారు. ఆ కాలం లో భారతీయ ప్రవాసుల కు చేతనైన అన్ని విధాలు గాను సహాయాన్ని సమకూర్చడమైంది. గడచిన పది సంవత్సరాల లో దేశం సాధించిన ప్రగతి కి సంబంధించిన తన దృష్టి కోణాన్ని కూడా ప్రధాన మంత్రి శేర్ చేశారు. భారతదేశం 2047వ సంవత్సరానికల్లా వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన దేశం) గా మారే దిశ లో 2030 వ సంవత్సరాని కల్లా మూడో అతి పెద్దదైనటువంటి ఆర్థిక వ్యవస్థ గా నిలుస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. భారతదేశం ఒక "విశ్వబంధు" గా నడుచుకొంటోందని, మరి ప్రపంచ పురోగతి కి మరియు ప్రపంచ శ్రేయాని కి తోడ్పాటు ను అందిస్తోందని కూడా ఆయన అన్నారు.

సుమారు 3.5 మిలియన్ మంది భారత దేశ స్థులు యుఎఇ లో ఉ ంటున్నారు. ప్రపంచం లో ఇంత పెద్ద సంఖ్య లో భారతదేశం పౌరులు మనుగడ సాగిస్తున్నది యుఎఇ లోనే. ఈ కార్యక్రమాన్ని నిజంగానే స్మరణీయమైంది గా మలచడం కోసం "అహ్‌లన్ మోదీ" సన్నాహాల ను అనేక నెలలు ముందే చేపట్టడమైంది.

నవాబ్ ఇరానీ టీస్టాల్‌ను ప్రారంభించిన వైరా ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి

ఖమ్మం, ఫిబ్రవరి 15:(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండల కేంద్రంలో ప్రొప్రైటర్ బెజవాడ కార్తిక్ నూతనంగా ఏర్పాటు చేసిన నవాబ్ ఇరానీ టీ స్టాల్ ను ప్రారంభించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ మం డల నాయకులు కోసకంచి మోషే, పానుగంటి శ్రీను, బెజవాడ శ్రీను, నల మోతు లక్ష్మయ్య, గుడివాడ వెంకటే శ్వర్లు, కుదురుపాక అప్పారావు, చల్లా భాస్కర్, కనగంటి గణేష్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు-జిల్లా అదనపు కలెక్టర్ రమేష్

మెదక్, ఫి బ్రవరి 15:(నేటినిజం ప్రతినిధి):బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని లంబాడా సోదర, సోదరీమణులకు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ద్వారక మీరా కాలనీ,నర్సాపూర్ రోడ్డు (ప్రభుత్వం బంజారా భవనం కోసం కేటాయించిన స్థలం) లో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవల్లో ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘసంస్కరణ వాది అని, తన అద్వితీయ బోధనలతో బంజారాలను సన్మార్గంలో పయనింప జేసిన మహానుభావుడని కొనియాడారు. ఆధ్యాత్మిక మార్గంలోనే కాకుండా బంజారాల హక్కుల కోసం నిజాం, మైసూర్ పాలకులకు వ్యతిరేకంగా 18 వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సేవాలాల్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

లిపిలేని బంజారాల భాషకు ఒక రీతిని సమకూర్చింది సేవాలాల్ మహారాజేనని,ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు విలక్షణమైన దుస్తులు ఆభరణాలతో లంబాడాలు తమ సంస్కృతిని కాపాడుకున్నారంటే సేవాలాల్ మహారాజ్ కృషి ఫలితమేనని తెలిపారు. హింస పాపమని మత్తు ధూమపానం శాపమని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్ సమాజానికి ఆదర్శ పురుషుడిగా సేవాలాల్ మహరాజ్ నిలిచారని కొనియాడారు. బంజారా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు, జిల్లా మైన్స్ అధికారి జయరాజు, ఎస్ సి డ ఎస్ ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

2022 వరకూ రూ. 16,000 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్స్ విక్రయం

న్యూ డిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎలక్టోరల్ బాండ్స్‌ను సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేయడంతో బీజేపీపై పెను ప్రభావం పడనుంది. 2016 నుంచి 2022 మధ్య ఈ స్కీమ్ కింద రాజకీయ పార్టీలకు సమకూరిన విరాళాల్లో 60 శాతం పైగా కాషాయ పార్టీకే లభించాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఇక 2016 నుంచి 2022 వరకూ విక్రయించిన ఎలక్టోరల్ బాండ్స్ విలువ రూ. 16,437 కోట్లు కాగా బీజేపీకి మొత్తం విరాళాల్లో 60 శాతం పైగా రూ. 10,122 కోట్లు సమకూరాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మొత్తం విరాళాల్లో 10 శాతం రూ. 1547 కోట్ల విరాళాలను స్వీకరించింది. పశ్చిమ బెంగాల్ పాలక తృణమూల్ కాంగ్రెస్ 8 శాతంతో రూ. 823 కోట్ల

చెన్నైలోని బెల్, ఏవీఎన్ఎల్ అవధ్ సంస్థలను సందర్శించిన రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ రామ్

- మేక్ ఇన్ ఇండియా విజయానికి ఆయుధ వ్యవస్థలు మరియు ప్లాట్‌ఫారమ్‌ల స్వదేశీకరణకు బెల్ సహకారం కీలకం: రక్షణ కార్యదర్శి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే 13.02.2024న చెన్నైలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌ను (బెల్ సంస్థను) సందర్శించారు. బెల్ సీఎండీ శ్రీ భాను ప్రకాష్ శ్రీవాస్తవ సమక్షంలో ఆయన యూనిట్ పనితీరును సమీక్షించారు. యూనిట్‌లోని ఆర్‌ఉడీ మరియు తయారీ సౌకర్యాన్ని ఆయన ప్రశంసించారు. ఉత్పాదకత మరియు సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆయన భాగస్వామ్య పక్షాల వారిని కోరారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం విజయవంతానికి ఆయుధ వ్యవస్థలు మరియు ప్లాట్‌ఫారమ్‌ల స్వదేశీకరణకు బెల్ యొక్క సహకారం చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈల సామర్థ్య అభివృద్ధి ఆవశ్యకతను ఆయన మరింత నొక్కి చెప్పారు. రక్షణ కార్యదర్శి ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ (ఏవీఎన్ఎల్) కార్పొరేట్ కార్యాలయం, హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ (హెచ్.వి.ఎఫ్) మరియు ఇంజిన్ ఫ్యాక్టరీ అవడి (ఈఎఫ్ఏ)లను ఉత్పత్తి కార్యకలాపాలు, కొనసాగుతున్న ఆర్‌ఉడీ ప్రాజెక్ట్‌ల సమీక్ష నిమిత్తం సందర్శించారు. ఏవీఎన్ఎల్ సీఎండీ శ్రీ సంజయ్ ద్వివేది సమక్షంలో ఏవీఎన్ఎల్ అధికారులను ఉద్దేశించి శ్రీ అరమనే ప్రపంచ ఉత్పాదక పద్ధతులు మరియు అత్యున్నత స్థాయి నాణ్యతపై ఉద్ఘాటించారు. ఆర్‌ఉడీ, కొత్త ఉత్పత్తుల అభివృద్ధి, స్వదేశీకరణ కార్యక్రమాలు మరియు మొత్తం సామర్థ్యం మరియు పోటీతత్వాన్ని పెంచడంపై దృష్టి పెట్టాలని ఆయన వారిని కోరారు. శ్రీ అరమనే హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీలోని ఎంబీటీ అర్జున్ షాప్‌ను సందర్శించారు. హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీలో జనరల్ అసెంబ్లీ షాప్, హాల్ షాప్ మరియు ట్రాన్స్‌మిషన్ షాప్ వంటి అనేక ఇతర ఉత్పత్తి దుకాణాలను కూడా ఆయన సందర్శించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం, శ్రీ అరమనే ఇంజిన్ ఫ్యాక్టరీ అవడి (ఈఎఫ్ఏ)లో తయారీ కేంద్రాలను సందర్శించారు, అక్కడ ట్యాంక్ ఇంజిన్ తయారీ మరియు ఓవర్‌హాలింగ్ గురించి ఆయనకు వివరించారు. ఈఎఫ్ఏ టీ-72, టీ-90, బీఎంపీ-ఎఎ యొక్క అన్ని ఇంజిన్‌లు (ఏఎఫ్వీలు) మరియు దాని ఇతర రూపాంతరాలను ప్రదర్శిం చింది, ఇవి ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో పూర్తిగా స్వదేశీకరించబడ్డాయి. అనంతరం ఈఎఫ్ ఏలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషం

- బిఎస్పి జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు

ఖమ్మం, ఫిబ్రవరి 15:(నేటినిజం ప్రతినిధి): క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం, జన్వాడ గ్రామంలో వెధడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేసుకుంటున్న క్రిస్టియన్ మైనారిటీలపై దాడికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పి జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ...జన్వాడలో బిజెపి, ఆర్ఎస్ఎస్ గుండాలు, మనువాద ఆధిపత్యకుల పార్టీలకు సంబంధించిన నాయకులు మూకుమ్మడిగా, అమానుషంగా మెథడిస్ట్ చర్చిలోకి చొరబడి విచక్షణా రహితంగా ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి 50 మందికి పైగా గాయపరచడం అత్యంత దుర్మార్గ చర్య అన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బిజెపి... పైన పటారం లోన లోటారం అన్నట్టుగా దానిమాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ గుండాలతో కలసి ఈ దుశ్చర్యకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ఆర్ఎస్ఎస్ తో పాటు ఆధిపత్య పార్టీలకు సంబంధించిన నాయకులు అహంకారంతో దళిత క్రైస్తవులను కొట్టి గాయపరచడమే కాకుండా మతమార్పాలని క్రమంలో మార్గమధ్యంలోనే అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ బాధితులకు అండగా ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను

ప్రయత్నించారని దుయ్యబట్టారు. ఈ దాడిలో 50 మందికి పైగా గాయపడగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. రాష్ట్ర రాజధానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలోనే ఈ దుశ్చర్య జరిగిందంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. దాడిలో గాయపడిన వారిని పరామర్శించడానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, బహుజనుల శ్రేయోభిలాషి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెళుతున్న ఘటన జరిగి మూడు రోజులు కావస్తున్న బిఎస్పి మినహా, ఇప్పటివ రకు ఒక్క రాజకీయ పార్టీ కూడా ఈ దాడి గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నటువంటి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి అన్నారు. దాడిలో పాల్గొన్న దుండగులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్త ఉ ద్యమాలు చేపట్టడానికైనా వెనకాడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఎం.పుల్లయ్య, నారపోగు ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్ గౌడ్, బి.ఉపేందర్, పల్లెపోగు విజయ్, బచ్చలకూరి బాలరాజు, నాయకులు దారెల్లి రమేష్, షేక్ అఫ్జల్, వంశీ, శ్రీనివాస్, నెమలి శ్రీకాంత్, రాజీవ్, బొడ్డు బాబురావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

25 కోట్ల అపార్ (ఎపిఎఎఆర్) ఐడిలను ఇప్పటికే సృష్టించాం - శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈ రోజు న్యూఢిల్లీలో ఎపిఎఎఆర్: వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి కార్డు అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఉ న్నత విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కె.మూర్తి ;పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్; స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ సెక్రటరీ అతుల్ కుమార్ తివారీ; ఎంఇఐటి కార్యదర్శి ఎస్.కృష్ణన్ ; నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ చైర్మన్ డాక్టర్ నిర్మల్ జిత్ సింగ్ కల్సీ ; నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం ఎన్ బి ఎ నాక్ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే , ఇంకా దేశవ్యాప్తంగా వివిధ సంస్థల వైస్ చాన్సలర్లు, డైరెక్టర్లు, రిజిస్ట్రార్లు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, విద్య, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, పరిశ్రమ భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి గోవింద్ జైస్వాల్ స్వాగతోపన్యాసం చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ ప్రధాన్ ప్రసంగిస్తూ, దేశంలోని విద్యార్థులకు ఆకాంక్షాత్మక, గ్లోబల్ డాక్యుమెంట్ గా ఎపిఎఎఆర్ ఐడి ఎలా ఉ ండబోతోందో వివరించారు. ఇటీవలి సంవత్సరాలలో దేశంలో అభివృద్ధి చేసిన అనేక ముఖ్యమైన డిపిఐల ప్రాముఖ్యతను తెలియ చేస్తూ, ఇటువంటి 53 డిపిఐలు 16 దేశాలలో అభివృద్ధి కాగా, వాటిలో 19 భారతదేశంలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా దార్శనికతకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, ఇది ఇప్పటికే 25 కోట్ల ఎపిఎఆర్ ఐడిల ను సృష్టించడంతో ఇది ఇప్పుడు పూర్తి ఊపందుకుందని శ్రీ ప్రధాన్ అన్నారు. ఎపిఎఆర్ ఐడిలు, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్, డిజిలాకర్ ఇంటర్ కనెక్టివిటీ ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు, ఇది కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. స్వయం, దీక్ష వంటి ఇతర ముఖ్యమైన డిజిటల్ ఆస్తులను గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

విద్య నాణ్యతలో రాజీపడకుండా వలసలు, సమైక్యత నిబంధనలను పొందుపరచడంలో ఎన్ఇపి 2020 పాత్రను శ్రీ ప్రధాన్ ప్రస్తావించారు. పరిజ్ఞానంతో పాటు నైపుణ్యం ద్వారా వచ్చే సామర్థ్యాన్ని ఆకాంక్షాత్మకంగా మార్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

సదస్సులో శ్రీ సంజయ్ కుమార్ ప్రసంగిస్తూ, హిందీలో ఈ పదానికి అర్థానికి తగినట్లుగా, ఎపిఎఎఆర్ ఐడి విస్తృత పరిధిని వివరించారు. 12వ తరగతి వరకు 100% జిఇఆర్ ఉ ండేలా చూడటం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కనీసం ఒక నైపుణ్యంలో ప్రావీణ్యం కలిగి ఉ ండటం వంటి కొన్ని ముఖ్యమైన సిఫార్సులను ప్రస్తావిస్తూ ఎన్ ఇ పి 2020 దార్శనికతను ఆయన ప్రస్తావించారు. దేశంలోని 260 మిలియన్ల మంది విద్యార్థులను ట్రాక్ చేయడానికి ఎపిఎఆర్ సహాయపడుతుందని ఆయన అన్నారు. 25 కోట్ల మంది పిల్లలకు పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ ఇచ్చామని, దాని ఆధారంగా వారికి ఎపిఎఎఆర్ ఐడీ జారీ చేశామని ఆయన తెలియజేశారు. పాఠశాల విద్యను జీవన సౌలభ్యంలో భాగం చేయాలన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను పునరుద్ఘాటించారు. పాఠశాల విద్యను జీవన సౌలభ్యంలో భాగం చేయాలన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను పునరుద్ఘాటించిన ఆయన, పిల్లలకు పాఠశాల విద్యను సులభతరం చేయాలని నొక్కి చెప్పారు. ఎపిఎఎఆర్ తో ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు, విద్యా సమీక్ష కేంద్రం మొదలైన వాటిని కూడా ఆయన ప్రస్తావించారు.

శ్రీ కె.సంజయ్ మూర్తి తన ప్రసంగంలో ఎపిఎఆర్ ఐడిలు, మరొక ముఖ్యమైన డిపిఐ సమర్థ్ కలిగి ఉ ండటం వల్ల కలిగే ప్రయోజనాలు, దాని వెహరింపు, ప్రావ్యత, ఎపిఎఎఆర్ తో అంతరాయం లేని కనెక్షన్ గురించి ప్రస్తావించారు. సమర్థ్ వేదికను కూడా ప్రతి సంస్థ స్వీకరించాలని ఆయన కోరారు. స్వయం వేదిక గురించి, త్వరలో ప్రారంభం కానున్న దాని కొత్త వెర్షన్ లో సంబంధిత కోర్సులను అందించడానికి ప్రముఖ పరిశ్రమల నుండి కంటెంట్ ఉంటుందని ఆయన తెలియజేశారు. గుర్తింపు, ధ్రువీకరణ కోసం డిజిటల్ రికార్డు అవసరమని స్పష్టం చేశారు.

జాబ్ ప్రొఫైల్స్ తో ఎ పి ఎ ఎ ఆర్ ఐడీ, క్రెడిట్ సిన్టవ్స్ అనుసంధానం, విద్యలో డిజిలాకర్ పాత్రను అన్వేషించడంపై రెండు ప్యానెల్ డిస్కషన్లు జరిగాయి.

ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (ఎపిఎఎఆర్) అనేది 2020 నాటి జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ), నేషనల్ క్రెడిట్ అండ్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్వర్క్ (ఎన్సీఆర్ ఎఫ్)కు అనుగుణంగా ప్రవేశపెట్టిన పరివర్తనాత్మక కార్యక్రమం.

ప్రతి విద్యార్థికి ఒ

స్టార్ మాలో సరికొత్త సీరియల్ 'మగువ ఓ మగువ'

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆ బంధానికి, ఆ అనురాగానికి అద్దం పట్టే కథ తో స్టార్ మా "మగువ ఓ మగువ" పేరుతో సరికొత్త సీరియల్ ప్రారంభిస్తోంది. జీవితంలోని ఓ కొత్త కోణాన్ని ఈ కథతో చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఫిబ్రవరి 19 నుంచి మధ్యాహ్నం 1 గం.కు ప్రసారమయ్యే ఈ ధారావాహికను సోమవారం నుంచి శనివారం వరకు చూడవచ్చు. కొడుకు ఇష్టపడిన ప్రతి వస్తువుని అపురూపంగా దాచి అందులో కొడుకు జ్ఞాపకాల్ని గుర్తు చేసుకునే ఒక అత్తకి, ఆ వస్తువుల్లో ఒక వస్తువుగా ఆ ఇంట్లోనే ఉండిపోవాల్సిన ఒక కోడలికి మధ్య ఊహలకు అందని కథ ఇది. అత్తిల్లు అంటే ఒక కొత్త కోడలు అడుగుపెట్టే ఒక కొత్త ప్రపంచం కావాలి గానీ అది బందిఖానా లానో, పంజరంలానో మారిపోతే ఆమె పరిస్థితి ఏమిటి అనే ప్రశ్నకి సమాధానమే ఈ ధారావాహిక. ఇదో ఓ మగువ కథ. ఆమె జీవితంలో ఊహించని సంఘటనల మధ్య జరిగిన ప్రయాణం చేసిన కథ. అత్తగారి నుంచి ప్రేమ దొరకడం లేదు అని ఎందరో కోడళ్ళు కుమిలిపోతున్న ఈ రోజుల్లో – ఈ కథలో కోడలికి దొరికిన ప్రేమ ఆమెకి ఇబ్బందిగా మారిపోతే ఆమె జీవితం ఏమవుతుందన్నదే పెద్ద ప్రశ్న. కనికరించని పరిస్థితులు, కలిసిరాని అనుబంధాల మధ్య ఈ తరం మగువ ఎలా నెగ్గుకొచ్చిందో తెలుసుకోవాలంటే చూడండి "మగువ ఓ మగువ''. ఈ నెల 19న ప్రారంభం కాబోతోంది. మధ్యాహ్నం 1 గం.కు ప్రసారమవుతుంది. స్టార్ మా ప్రేక్షకులను అలరించబోతోంది.

కతర్ ప్రధానితో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కతర్ లోని దోహా లో ఈ రోజు న తన ఒకటో కార్యక్రమం లో భాగం గా, కతర్ ప్రధాని మరియు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ శేఖ్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహమాన్ అల్ థానీ తో సమావేశమయ్యారు.

ఇరువురు నేత లు వ్యాపారం, పెట్టుబడి, శక్తి, ఆర్థిక వ్యవహారాలు మరియు సాంకేతిక విజ్ఞానం ల వంటి రంగాల లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించుకోవడం అనే అంశం లో వారి వారి అభిప్రాయాల ను ఒకరి కి మరొకరు తెలియ జేసుకొన్నారు.వారు పశ్చిమ ఆసియా లో ఇటీవలి ప్రాంతీయ ఘటన క్రమాల ను కూడా చర్చించారు. ఆ ప్రాంతం లోను మరియు ఆ ప్రాంతాని కి ఆవల శాంతి ని, ఇంకా స్థిరత్వాన్ని పరిరక్షించడం ముఖ్యం అని వారు నొక్కిచెప్పారు.ఆ తరువాత, ప్రధాన మంత్రి తన గౌరవార్థం కతర్ ప్రధాని ఇచ్చిన ఒక విందు లో పాలుపంచుకొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-గంజాయి లాంటి మతుపదార్థాలకు దూరంగా ఉండాలి

-మహిళలు, యువతులు వేధింపులకు గురైతే ధైర్యంగా తెలపాలి

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

-సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల,

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 15:(నేటినిజం ప్రతినిధి): గంభీరావుపేటలోని కేజీ టు పీజీ ఆవరణలో విద్యార్థిని, విద్యార్థులకుషీటీం ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ, మహిళల రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై, సోషల్ మీడియా, సైబర్ నేరాలు, గంజాయిలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ మహిళలు,విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గామని సూచించారు. విద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని అన్నారు. ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి, అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కు పిర్యాదు చేస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులు పంపే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్, షీటీం ఏఎస్ఐ ప్రమీల సిబ్బంది ప్రియాంక, రమాదేవి, శ్రీధర్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

సైకో పాలనలో నేనూ బాధితుడినే - చంద్రబాబు

విజయవాడ, ఫిబ్రవరి 15: జగన్ హయాంలో ప్రజలే కాదు నేనూ బాధితుడినే అని చంద్రబాబు వాపోయారు. విజయవాడలో "విధ్వంసం" పుస్తకావిష్కరణ కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, సీపీఐ ఏపీ కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేశ్ కుమార్ రచించిన విధ్వంసం పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన చంద్రబాబు.. ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.దేశంలో ఇదే తొలిసారి. పాలనపై విధ్వంసం అనే పుస్తకం రావడం మొదటిసారిగా చూస్తున్నా. నా మనసులోనే కాదు 5 కోట్ల ప్రజల మనసులో ఉంది విధ్వంసం పుస్తకంలో రాశారు. సైకో పాలనలో మన పిల్లల భవిష్యత్తు విధ్వంసమైంది. ఈ ఐదేళ్లలో రాష్ట్ర భవిష్యత్తు విధ్వంసం అయ్యింది. రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రజలు సైకో అని పిలుస్తున్నారంటే పాలన ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు.

30వేల ఎకరాలు 33వేల మంది రైతులు రాజధాని కోసం భూమి ఇచ్చారంటే అది త్యాగం. రాష్ట్రం బాగుపడాలని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 30వేల ఎకరాలు ఇచ్చారు. అమరావతిలో రాజధాని కట్టి ఉంటే రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి ఉపాధి దొరికేది. అమరావతి నిర్మించి ఉంటే 2 లక్షల కోట్లు వచ్చేవి. రాష్ట్ర ప్రజల ఆస్తిని విధ్వంసం చేశారు. నాల్గవ రాజధాని హైదరాబాద్ కావాలని మాట్లాడుతున్నారు. సిగ్గు ఎగ్గు ఉంటే అలా మాట్లాడతారా నాల్గవ రాజధాని కోసం పోరాడతామంటే సిగ్గుపడాలి. ప్రజావేదిక కూల్చి అలా వదిలేశారు. నేను చూసి బాధపడాలని. నేను అడిగానని ప్రొక్లైనర్లతో కూల్చి విధ్వంసం చేశారు. వచ్చే పరిశ్రమలను తోసేసిన ముఖ్యమంత్రిని రాజకీయ చరిత్రలో మొదటిసారి చూశా. అమర్ రాజా ఇండస్ట్రీని వేధిస్తే తెలంగాణకు పోయింది. గల్లా జయదేవ్ తన వ్యాపారం కాపాడుకోవాలి కాబట్టి రాజకీయాలకు దూరమవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేను, పవన్ కలిసి పోరాడతాం'' అని చంద్రబాబు అన్నారు.

ఈ పుస్తకం..భవిష్యత్తు రాజకీయాలకు గీటురాయి

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "విధ్వంసం పుస్తకంలో కొన్ని పేజీలు చదివాను. ప్రజల పక్షాన రాశారు. కూల్చివేతలతో మొదలైన ప్రభుత్వం కూలిపోతుంది. వైకాపా వ్యతిరేక ఓటు ఎందుకు చీలకూడదో ఈ పుస్తకంలో వివరించారు. 2019 నుంచి ఈరోజు వరకు చాలా ఇబ్బందులు పడ్డాం. రాష్ట్రంలో ప్రజలు అనుభవించిన కష్టాలను ఇందులో రాశారు. విధ్వంసం పుస్తకం భవిష్యత్తు రాజకీయాలకు గీటురాయిగా ఉంటుంది" అని తెలిపారు

బీఆర్ఎస్ బాటలోనే ఎస్టీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

-ఎస్టీలపై కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకొకపోవడం బాధాకరం

- రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గిరిజనులది

-కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్

కరీంనగర్, ఫిబ్రవరి 15: (నేటినిజం ప్రతినిధి) గిరిజనుల ఆరాధ్య దైవం, కారణజన్ముడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని బంజారా సోదరులందరికీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చి 10 కోట్ల మంది గిరిజన ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా మాట్లాడుకునేలా చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో ప్రత్యేకతను చాటుకునే బంజారా జాతికి సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని, అటు బ్రిటీష్ పాలకులు, ఇటు ముస్లిం పాలకుల మత ప్రచారంతో అనేక ఇబ్బందులు పడ్డ బంజారా సమాజాన్ని తన ధర్మ ప్రచార బోధనలతో సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు సేవాలాల్ తెలుగు బిడ్డ (అనంతపురం జిల్లా) కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ యావత్ బంజారా జాతికి ఆదర్శప్రాయం అన్నారు. చరిత్రను పరిశీలిస్తే, వీరోచిత పోరాటాల చరిత్ర గిరిజనుల సొంతం అన్నారు. ఆనాడు మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గిరిజనులది అని, అంతటి నేపథ్యమున్న గిరిజనులు గత 10 ఏళ్లుగా కేసీఆర్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. గిరిజనులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తానని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే, కాంగ్రెస్ సైతం అదే బాటలో నడుస్తున్నట్లు కన్పిస్తోందన్నారు. అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం చేస్తానని ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. ఇల్లులేని ప్రతి ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతోపాటు రూ. 6 లక్షల సాయం అందిస్తానని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీల్లో ఇంతవరకు ఒక్కటి కూడా అమలు చేయలేకపోయిందని, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానని, పోడు భూములకు పట్టాలిస్తానని మాట ఇచ్చి తప్పిన మోసగాడు కేసీఆర్ అని, కాంగ్రెస్ సైతం అవే హామీలను ఇచ్చి అమలు చేయకుండా మాటతప్పిందన్నారు. ఎస్టీలకు 3 కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఆచరణలోకి తేలేకపోయిందన్నారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి చివరకు ఎన్నికల కోడ్ సాకుతో దాటవేసే ప్రయత్నం కన్పిస్తోందని, అదే జరిగితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎస్టీ సోదరులకు పిలుపునిచ్చారు.

వాలంటీర్లే నా బలం.. బలగం : జగన్

అమరావతి, ఫిబ్రవరి 15:ఒక్క రూపాయి లంచం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, వాలంటీర్లు రాబోయే రోజుల్లో లీడర్లు కాబోతున్నారని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 58 నెలలు అలసిపోకుండా పేదలకు సేవ చేశామన్నారు. మరో రెండు నెలలు పేదవారి బతుకులు మార్చేందుకు యుద్ధానికి సిద్ధమా అంటూ సీఎం పేర్కొన్నారు. లంచంలేని, వివక్ష లేని వ్యవస్థ తీసుకురావాలన్నదే వాలంటీర్ల వ్యవస్థ లక్ష్యమని సీఎం తెలిపారు. టీడీపీని అధికారంలో నుంచి దింపడానికి జన్మభూమి కమిటీలే కారణమని ఆయన వ్యాఖ్యానించారు.

గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో దోచుకున్నారంటూ ఆయన మండిపడ్డారు. జన్మభూమి కమిటీ, సచివాలయ వ్యవస్థ మధ్య చాలా తేడా ఉందని.. పేదలకు సేవ చేయడానికి మన వ్యవస్థలు పుట్టాయన్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మన వ్యవస్థల ద్వారా ప్రతీ గ్రామంలో స్కూళ్లు, ఆసుపత్రులు మారాయని సీఎం పేర్కొన్నారు.

మీరు వాలంటీర్లు కాదు.. సేవా హృదయాలు అని వాలంటీర్లను ఉద్దేశించి ప్రశంసలు గుప్పించారు. 2 లక్షల 60 వేల మంది వలంటీర్లు నా సైన్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంటింటి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టామన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ పథకానికి లంచం ఇవ్వాల్సిందేనని.. గతంలో ప్రతీ పనికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రైతులు, అవ్వాతాతలకు, అక్కాచెల్లెమ్మలకు తోడుగా వాలంటీర్ల వ్యవస్థ ఉందన్నారు. ఆర్బీకే వ్యవస్థ రైతన్నకు కొండంత అండగా ఉందని.. వాలంటీర్లు సూర్యుడు ఉదయించక ముందే ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నారని సీఎం చెప్పారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా.. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేదని.. గడప గడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ ఎక్కడా లేదన్నారు.

ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. చంద్రబాబు మేనిఫెస్టో హైదరాబాద్లో పుడితే.. ప్రజల కష్టాలను చూసి మన మేనిఫెస్టో పుట్టిందని ఆయన అన్నారు. వివక్షకు చోటు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రజలను మోసం చేయడానికే చంద్రబాబు సాధ్యం కానీ హామీలు ఇస్తున్నారన్నారు. చంద్రబాబు వేరే రాష్ట్రాల్లోని హామీలను కిలిడీ చేసి మేనిఫెస్టో అంటాడని? బాబు హామీలకు రూ. లక్షా 26 వేల 140 కోట్లు అవుతుందని.. ఎలాగో ఇచ్చేది లేదు కాబట్టి.. బాబు ఏదేదో చెప్తాడన్నారు.

మన యువ సైన్యం రాబోయే రెండు నెలలు యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. సీఎం జగన్ మాట్లాడుతూ.. '' గతంలో చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. మన ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలి. మన చొక్కా చేతులు మడత పెట్టాల్సిన సమయం వచ్చేసింది. మన పాలనలో లంచాలు, వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయి. చంద్రబాబు వస్తే.. చంద్రముఖీలు వస్తాయని ప్రతీ ఇంటికీ వెళ్లి చెప్పండి. 58 నెలల పాలనలో వ్యవస్థలో మార్పు వచ్చిందంటే వాలంటీర్లే కారణం.'' అని సీఎం తెలిపారు. ఒక్క జగన్ ఒకవైపు.. మరో వైపు దుష్టచతుష్టయం ఉందన్నారు.

జగన్ ప్రభుత్వంపై కేంద్రం చర్యలు తీసుకోవాలి : మాణిక్యం ఠాగూర్

అమరావతి, ఫిబ్రవరి 15: రాష్ట్రంలో పెద్ద స్థాయిలో అక్రమ మైనింగ్ జరుగుతుందని కేంద్రమే నివేదిక ఇచ్చింది. ఎందుకని చర్యలు తీసుకోవడం లేదో ప్రధాని మోడీ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని పార్లమెంట్ సభ్యుడు ఏపీసీసీ ఆంధ్ర ప్రదేశ్ బాధ్యులు మాణిక్యం ఠాగూర్ అన్నారు. విజయవాడలోని ఆంధ్ర రత్న భవనంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రధాని మోడీతో పాటు బిజెపి పార్టీపై మండిపడ్డారు. వందల కోట్లు లెక్కల్లో చూపని డబ్బు అక్రమ మైనింగ్ లో చేతులు మారుతున్నాయని ఠాగూర్ అన్నారు.

జగన్ తప్పులు చేస్తూ రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం 16 సార్లు లోక్సభ రాజ్యసభలో మద్దతు పలికారని అన్నారు. పలు కీలక బిల్లులు ఆమోదం పొందడానికి మోడీ ప్రభుత్వానికి మద్దతు పలికారని ఠాగూర్ విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోకుండా మోడీ ప్రభుత్వానికి బైండోవర్ అయ్యారని ఆయన అన్నారు. ఇది మూడవ మండల జోన్ ప్రెసిడెంట్ల మీటింగ్ విశాఖలో గత మూడు రోజులుగా బూత్ స్థాయి సమావేశాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఆయన తో పాటు పీ.సీ.సీ. మాజీ అధ్యక్షులు సి.డబ్ల్యూ.సి. నెంబర్ గిడుగు రుద్రరాజు, కొప్పుల రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుమలలో రథసప్తమి వేడుకలు.. అర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు

తిరుపతి, ఫిబ్రవరి 15:తిరుమలలో తిరుమల తిరుపతి దేవస్థానం ఇవాళ రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఒకేరోజు ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సమయంలో భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది.

రథసప్తమి వేడుకల సందర్భంగా ఉదయం 5:30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారికి వివిధ వాహన సేవలు నిర్వహించనున్నారు మొత్తం 7 వాహనాలపై భక్తులుకు దర్శనం ఇవ్వనున్నారు మలయప్పస్వామి. తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహన సేవ, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహన సేవ, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహన సేవ, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహన సేవ, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు శ్రీవారు.

ఇక, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని.. ఇవాళ, రేపు తిరుపతిలో జారీ చేసే సర్వదర్శన టోకెన్లు రద్దు చేసింది టీటీడీ.. రేపు శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు కూడా రద్దు చేసినట్టు టీటీడీ ప్రకటించింది.. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకున్న భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నారు టీటీడీ అధికారులు. మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.

వైఎస్సార్‌కు జేసీ నివాళి



అమరావతి, ఫిబ్రవరి 15:అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దపప్పూరు మండలంలో మూడో విడత యువ చైతన్య యాత్రలో చీమల వాగుపల్లి గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చీమల వాగుపల్లి గ్రామానికి అల్లుడని, రాజకీయంగా మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా వైఎస్సార్ తో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.